


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 363 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | మంగళవారం 3 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


### హసీనాను
## అప్పగిస్తారా? లేదా?
### బంగ్లా డిమాండ్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గత నెల 5న దేశంలో తీవ్రస్థాయి ఆందోళనల నేపథ్యంలో ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్ కు వచ్చేశారు షేక్ హసీనా. చెల్లెలు షేక్ రెహానాతో కలిసి అప్పటినుంచి ఆమె ఇక్కడ ఉంటున్నారు. తొలుత బ్రిటన్ వెళ్లాలని ప్రయత్నం చేసిన హసీనాకు ఆ దేశం నుంచి అనుమతి **మిగతా 2లో..**

### దుబాయ్‌లో అక్రమంగా ఉంటున్న
## వారికి గుడ్ న్యూస్



**దుబాయ్ :** భారత్ నుంచి లక్షలాది మంది దుబాయ్‌కి వెళ్లి అక్కడ ఉపాధి పొందుతున్నారు. అయితే.. వారిలో కొందరికి ఏజెంటు మోసాలు కావచ్చు అవగాహన రాహిత్యం కావచ్చు.. తమ వీసాల గడువు ముగిసినా ఇంకా అక్కడే ఉండిపోయారు. చాటుమాటున తలదాచుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వీరికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. చట్టవిరుద్ధంగా ఉంటున్న వారికి ఓ సదావకాశాన్ని ఇచ్చింది. తమ దేశంలో అక్రమంగా ఉంటున్న వారి కోసం దుబాయ్ ప్రభుత్వం నిన్నటి నుంచి రెండు నెలల వీసా ఆమ్నెస్టీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా **మిగతా 2లో..**

### ప్రకాశం బ్యారేజీ
## చరిత్రలో తొలిసారి !



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణమ్మ ఉగ్రరూపం పరివాహక ప్రాంతాలను ముంచెత్తుతుంది. 15 ఏళ్ల తర్వాత కృష్ణా నది **మిగతా 2లో..**



# అమరావతే రాజధాని

*ఏపీ సీఎం చంద్రబాబుకు అమరావతి అంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. చంద్రబాబుకు చరిత్రలో నిలిచిపోయే ఒక సువర్ణ అవకాశం లభించింది. కొత్తగా రాజధాని నిర్మించే చాన్స్ అన్న మాట. నిజానికి అది అరుదుగా వస్తుంది. దేశంలో కొన్ని రాష్ట్రాలు విడిపోయి కొత్త రాజధానులు ఏర్పాటు చేసుకున్నా అక్కడ ఇంతలా రాజధాని కోసం వివాదాలు రాలేదు. ఆ మాటకు వస్తే ఏపీలో రాజధాని వివాదానికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. అది ఈనాటిది కానే కాదు,*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అవుతూనే రాజధాని వివాదం తలెత్తింది. అపుడు కాంగ్రెస్ మంచి పొజిషన్ లో ఉండడంతో రాయలసీమ వాసుల మాట నెగ్గింది. కర్నూల్ లో అలా రాజధాని వచ్చింది. ఇక 2014 నాటికి సీన్ మారింది. కాంగ్రెస్ ఏపీలో సోది లేకుండా పోయింది. వైసీపీ కొత్త పార్టీగా నిలిచింది. దాంతో బలమైన ప్రాంతీయ పార్టీగా టీడీపీ ఉండడంతో అమరావతిని **మిగతా 2లో..**



### ఏపీలో వరదలపై
## పవన్ సమీక్ష

***ఎప్పటికప్పుడు ప్రతి జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు, జిల్లా పరిషత్తుల్లో అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిపై సమీక్ష***

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్కడున్నారు? ఏపీ వ్యాప్తంగా కురిసిన భారీవర్షాలు ఒక ఎత్తు అయితే.. విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి.. నగరం పెద్ద నదిలా మారిపోవటం తెలిసిందే. లక్షలాది మంది ప్రజలు తీవ్ర అవస్థలకు గురైన దుస్థితి. కొన్ని వేల కుటుంబాల వారు వరదలో చిక్కుకుపోయిన నేపథ్యంలో సహాయక చర్యల కోసం తపించిన పరిస్థితి. ఇలాంటి వేళ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ కనిపించకపోవటం ఆయన **మిగతా 2లో..**

## జలదిగ్బంధనంలో బెజవాడ



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** బెజవాడ కేరాఫ్ విజయవాడకు ఏమైంది? నిత్యం కళకళలాడుతూ.. విపరీతమైన రద్దీతో మనుషులు.. వాహనాలతో నిండి ఉండే విజయవాడకు ఏమైంది? ఆ ప్రాంతం ఈ ప్రాంతం అన్న తేడా లేకుండా మొత్తంగా చెరువులో ఊరు వెలిసినట్లుగా పరిస్థితికి కారణం ఏమిటి? చరిత్రలో ఎప్పుడూ లేనంత వర్షం కురిసిన మాట వాస్తవమే అయినప్పటికీ.. మరీ ఇంతటి దారుణ పరిస్థితికి కారణమేంటి? అన్నది ప్రశ్నగా మారింది. నగరం మొత్తం క్రిష్ణ నదిలో ఉండిపోయినట్లుగా ఉన్న విజువల్స్ ను టీవీల్లో చూసిన వారంతా షాక్ తిన్న పరిస్థితి. రోడ్లు సైతం కాలువల మాదిరి మారిపోయిన పరిస్థితికి అసలు కారణం ఏమిటన్న దానిపై ఆరా తీస్తే ఆసక్తికర విషయం వెలుగు చూసింది. విజయవాడ తాజా పరిస్థితికి "11" కారణంగా చెబుతున్నారు. ఈ పదకొండు ఏమిటంటారా? అక్కడికే వస్తున్నాం. భారీ వర్షాల కారణంగా విజయవాడ మొత్తం మునిగిపోయిందనుకుంటే తప్పులో కాలేసినట్లేనని చెబుతున్నారు. దీనికి **మిగతా 2లో..**

## ఎటుచూసినా వరద..
### హైడ్రా అవసరమేంటో ఇప్పుడు తెలుస్తోందా?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి.. వరదలు చుట్టుముట్టేస్తున్నాయి.. నదులు.. చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఎక్కడికక్కడ జన జీవనం స్తంభించిపోయింది. విజయవాడ వంటి చోట్ల ప్రజలు బయటకు రావడమే కష్టం అయింది. ఇక ఇళ్లలోకి నీరు చేరిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. వాస్తవానికి తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండతో పాటు మహబూబ్ నగర్ **మిగతా 2లో..**

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్
# సమిష్టి కృషితో రాష్ట్రాభివృద్ధి

## ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో సత్యప్రభ వెల్లడి




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇరువురి భాగస్వామ్య సమష్టి కృషితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళతారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆకాంక్షించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పేదలకు సేవా, సహాయక కార్యక్రమాలను చేయాలని ఆదేశించిన మేరకు ఉచిత కంటి వైద్య, రక్తదాన శిబిరాలను ఏర్పాటుకు, మొక్కలను నాటేందుకు కృషి చేసిన అందరికీ అభినందనలు తెలుపుతూ ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వరుపుల తమ్మయ్యబాబు ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ఉదయం 9 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకును కోసి పవన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీటికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శిబిరాలను ప్రారంభించారు. అలాగే మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వామి అయ్యి ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో **మిగతా 2లో..**







### నియోజకవర్గంలో ఘనంగా
## పవన్ జన్మదిన వేడుకలు

**అందరిలక్ష్యం క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్రాయే కావాలి : శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వంలో ఎంతో మహోన్నత శక్తిగా ఎదిగిన మహావ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులమతాలకు పార్టీలకు అతీతంగా లక్షలాదిమంది అభిమానులు పవన్ కళ్యాణ్ కి ఉన్నారని, కేంద్రంలోనూ **మిగతా 2లో..**

### 12 సంవత్సరాలు తరువాత
## 19 మందిపై కేసు కొట్టివేత

**పుష్కరకాలం నాటి వెల్ల ఇళ్ల స్థలాల కేసు కొట్టివేతపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు**

**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో లాకులు వద్ద నివాసం ఉంటున్న బలహీన వర్గాలకు చెందిన 22 మంది పట్టాదారులకు సంబంధించిన ఇళ్లను 2012 మార్చి 20న పోలీసులు,రెవిన్యూ యంత్రాంగం కలిసి బలవంతంగా ఖాళీ చేయించడం జరిగింది.ఇళు తొలగింపును అడ్డుకున్న రైతు కూలీ సంఘం నాయకులు, లబ్ధిదారులపై అక్రమంగా కేసు బనాయించడం జరిగింది.అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ పిడిఎస్యు నాయకులు యు.గనిరాజు,బి.సిద్దు తో పాటు 19 మంది పై కేసు పెట్టడం **మిగతా 2లో..**



(మొదటిపేజీ తరువాయి)

## అప్పగిస్తారా? లేదా?

లభించలేదు. నెల ముందుగా అభ్యర్థన చేసుకోవాలన్న నిబంధనను చూపుతూ ప్రవేశాన్ని నిరాకరించింది. ఇక ఇటీవల హసీనా డిప్లొమాటిక్ పాస్ పోర్టును బంగ్లాదేశ్ లోని మొహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఆమె వేరే ఏ దేశమూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎన్నిసార్లు అడగాలి..

షేక్ హసీనాపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఇప్పటివరకు 53 కేసులు పెట్టింది. ఇందులో 44 హత్య కేసులే. మరో 7 దేశంలో జరిగిన హత్యాకాండాకు సంబంధించినవి. ఇక ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్పీ) ఊరేగింపు సందర్భంగా జరిగిన ఘర్షణతో దాడి కేసు కూడా ఒకటి ఉంది. హత్య కేసులన్నీ రిజర్వేషన్లపై ఆందోళనల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నమోదైనవే. ఈ కేసుల్లో హసీనా మాజీ మంత్రులు, అనుచరులు కూడా ఉన్నారు. దీంతోనే హసీనా స్వదేశానికి వెళ్తే ఏం జరుగుతుందో అందరికీ తెలిసిపోతోంది. ఆమె బంగ్లాలో కాలుపెట్టీ పెట్టగానే అరెస్టు చేయడం ఖాయమని స్పష్టమవుతోంది. కాగా, బంగ్లా విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. హసీనాను అప్పగించమని భారత్ ను పలుసార్లు కోరినా భారత్ స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఆమెను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని కూడా వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ న్యాయ వ్యవస్థ తలుచుకుంటే హసీనాను ఎలాగైన తీసుకురాగలమని గొప్పలు పోయారు.

## వారికి గుడ్ న్యూస్

బాధితులు తమ వీసాను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు దొరికింది. ఆమ్నెస్టీ చేసుకున్నాక ఎలాంటి జరిమానాలు లేకుండానే వారు దేశం విడిచి వెళ్లచ్చు. వారితోపాటే దుబాయ్ దేశంలో జన్మించి సరైన పత్రాలు లేని వారికి కూడా దీనిని వర్తింపజేస్తున్నారు. యూఏఈ జనాభాలో దాదాపు 30శాతం మంది జనాభా భారతీయులే ఉన్నారు. దాదాపు అక్కడ 35 లక్షల మంది మన వాళ్లు ఉన్నారు. ప్రధానంగా దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో వివిధ ఉపాధి పొందుతున్నారు. అయితే.. చాలా మంది అక్రమంగా ఉంటున్నారని గుర్తించిన అక్కడి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఎమర్జెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటల సాయంత్రం 4 గంటల మధ్య భారత రాయబార కార్యాలయం నుంచి ఎమర్జెన్సీ సర్టిఫికెట్ తీసుకోవచ్చు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటలలోపు 050-9433111 మొబైల్ నంబర్‌లోనూ సంప్రదించవచ్చని అక్కడి రాయబార కార్యాలయం తెలిపింది. అంతేకాదు.. హెల్ప్ లైన్ నంబర్‌ను సైతం ఏర్పాటు చేశారు. 800-46342 నంబర్ 24 గంటలు పనిచేస్తుందని చెప్పింది. వీసా ఆమ్నెస్టీ కార్యక్రమం అమలవుతున్న సమయంలో ఈ సమాచార కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

## చరిత్రలో తొలిసారి !

ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నది. ఆల్మట్టి నుండి మొదలుపెడితే నారాయణపూర్, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, నాగార్జున సాగర్ టెయిల్ పాండ్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ గేట్లన్నీ ఎత్తేశారు. ప్రకాశం బ్యారేజీ చరిత్రలో తొలిసారి రికార్డ్ స్థాయిలో వరద ప్రవాహం వస్తున్నది. 2009 వరదల్లో 10.94 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చింది. తాజా వరదల్లో రికార్డ్ స్థాయిలో 11.20 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరుకున్నది. అంటే రోజుకు 110 టీఎంసీల ప్రవాహం అక్కడకు వస్తుంది. ఇది కేవలం రెండు రోజులలో శ్రీశైలం ప్రాజెక్టును నింపే స్థాయి కావడం విశేషం. భారీ ప్రవాహం నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీ గేట్లన్నీ ఎత్తి నీళ్లను సముద్రంలోకి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. విజయవాడ - హైదరాబాద్ రహదారి మీద నీళ్లు చేరడంతో హైదరాబాద్ - విజయవాడల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. ప్రకాశం బ్యారేజీకి వరద కారణంగా విజయవాడ రామలింగేశ్వర నగర్ నీట మునిగింది. దీంతో ఇళ్లను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. రిటైనింగ్ వాల్ కారణంగా ప్రస్తుతానికి అందరూ క్షేమంగానే ఉన్నారు.

## అమరావతే రాజధాని

రాజధానిగా చేశారు. అయితే అమరావతి రాజధాని విషయంలో ఎక్కువగా వచ్చిన వివాదాలు ఏంటి అంటే అది ముక్కారు పంటలు పండించే భూములు అని. అలాగే తడి నేల అని. అంతే కాదు అక్కడ నిర్మాణాలు భారీ ఎత్తున చేపట్టడం కూడా అంత క్షేమకరం కాదని, వరదల జోన్ అని. అయినా సరే టీడీపీ కూటమి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి మీద ఫుల్ ఫోకస్ పెట్టింది. గతంలో అయితే ఏపీలోని మిగిలిన ప్రాంతాల వారికి ఏమైనా వేరే ఆలోచనలు ఉంటే ఉండొచ్చు కానీ ఇపుడు పదేళ్ళుగా రాజధాని లేకపోవడంతో ఏదో ఒకటి కట్టండి అన్న నిర్ణయానికి అయితే అంతా వచ్చేశారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు అమరావతి అంతా జై కొడుతున్నారు. వ్యాధిని కనిపెట్టే దివ్యయంత్రం అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజవాడ మొత్తం మునిగిపోయింది. విజయవాడ అంటే ఈ రోజు సిటీ కాదు, దానికి ఏళ్ల చరిత్ర ఉంది. అలాంటి నగరమే భారీ వర్షాలకు నీట మునిగితే ఇక సింకింగ్ సాయిల్ గా ఉన్న అమరావతి సంగతి ఏంటి అన్న చర్చ మేధావులలోనూ సాగుతోంది. అయితే రాజధాని విషయంలో వైసీపీ మొదటి నుంచి టీడీపీ విధానాలను విభేదిస్తూ వస్తోంది. దాంతో అమరావతి మునిగిపోయింది అంటూ ఆ పార్టీ సానుభూతిపరులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు దీని మీద ముఖ్యమంత్రి చంద్రబాబు అవేశాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇవన్నీ మతి ఉండే చేసే పనులా అని ఆయన ఫైర్ అవుతున్నారు. ఇక రీల్స్ లో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అమరావతి ప్రాంతంలోని వరద నీరుతో ఫోతోలు పెడుతున్నారు. రీల్స్ లో ఏమి చూపిస్తే వ్యూస్ వస్తాయో ఆలోచించి కూడా పెట్టి ఉండేవారు ఉండొచ్చు. కానీ అమరావతి రాజధాని కడితే ఎలా ఉంటుంది అన్న పాయింట్ తోనే చాలా మంది పెడుతున్నారు. ఇది సహజంగానే టీడీపీ కూటమి పెద్దలకు మండిపోతుంది. చంద్రబాబు అయితే ఏకంగా మీడియా సమావేశంలో ఆవేశపడ్డారు. ఇది టీడీపీ పాలసీ అయినా ప్రజా కోణంలోనే అమరావతి రాజధానిని చూడాలని అంటున్నారు. ఇక దాదాపు యాభై ఏళ్ల క్రితం ఇంతటి స్థాయిలో ధాటీగా వర్షాలు పడ్డాయని రిపోర్టులు ఉన్నాయి. అలాంటి వర్షాలు మరోసారి కురిస్తే అమరావతి సహా కీలక ప్రాంతాల పరిస్థితి ఏంటి అన్న దానికి ఈ రోజున ముఖ్యమంత్రిగా ఉంటూ రాజధాని నిర్మాణం భుజానికి ఎత్తున్న చంద్రబాబు సమాధానం ఇవ్వాల్సిందే కదా అన్న మాట సైతం వినిపిస్తోంది. ఇక చంద్రబాబు వైసీపీని గట్టిగా విమర్శించి ఉండవచ్చు. అమరావతి మునుగుతుందా అని కూడా గద్దించవచ్చు. వారు ప్రతిపక్షం కనుక ఇలాగే అంటారు, ఇదే తీరున విమర్శిస్తారు అని కూడా అనుకోవచ్చు. వైసీపీని కాసేపు పక్కన పెడితే అసలు చంద్రబాబు విజయవాడ వీధులలో పడవలలో తిరిగిన ఈ సందర్భం చూసినపుడు ఏమనుకోవాలి. దానిని ఎవరూ కాదనలేరు కదా అన్న చర్చ వస్తోంది అందువల్ల ఒక బృహత్తరమైన రాజధాని నిర్మాణం చేపడుతున్నపుడు అది కూడా చరిత్రలో నిలిచే మహా నగరానికి శ్రీకారం చుడుతున్నపుడు చంద్రబాబు వంటి వారు ప్రజలకు సరైన వివరణ ఇవ్వాల్సి ఉంటుందని అంటున్నారు. ఎందుకంటే ఏది చేసినా అందులో ప్రజా హితం అన్నది ఇమిడి ఉంటుంది. ప్రజా కోణంలోనే అన్నీ ఆలోచన చేయాలి. ఈ రోజున హైదరాబాద్ మునుగుతోంది. విజయవాడ మునిగింది. ఇవి రాక్ సాయిల్ మీద నిర్మాణాలు అయిన ప్రాంతాలు. మరి సింకింగ్ సాయిల్ మీద నిర్మాణానికి తలపెడుతున్న అమరావతి విషయంలో వీటిని చూసినపుడు భయాలు సహజంగానే ఉంటాయి కదా. అందువల్ల ఈ విషయంలో రాజకీయాలను కాసేపు పక్కన పెట్టి ఏపీకి పెద్దగా భవిష్యత్తు ఏపీని చూపించే నేతగా చంద్రబాబు వంటి పెద్దలు ఆవేశపడడం కంటే ప్రజలకు ఆలోచనలు పెంచేలా వివరణ ఇస్తే బాగుంటుంది అన్నదే అందరి సూచనగా ఉంది మరి.

### కలెక్టర్ కార్యాలయంలో ఓఎన్జిసి అధికారులతో జరిగిన సమావేశంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



**విశ్వంవాయిస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఓఎన్జిసి అధికారుల సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు,దాట్ల బుచ్చి బాబు, వేగుళ్ల జోగేశ్వరరావు, దేవ వరప్రసాద్,గిడ్డి సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

## పవన్ సమీక్ష

ఉనికి ఎక్కడన్న ప్రశ్న తలెత్తింది. ఏదైనా జరిగితే వెంటనే స్పం దించే పవన్ కల్యాణ్ తాజా ఎపిసోడ్ లో కనిపించకుండా ఉండటానికి కారణం ఏమిటన్నది బయటకురాలేదు. ఆది వారం మొత్తం ఆయన కానీ ఆయన సోషల్ మీడియా ఖాతాలో కానీ ఎలాంటి పోస్టులు లేవు. దీనికి భిన్నంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంట వేళలో ఆయన ఒక పోస్టు పెట్టారు. ఏపీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు.. వరద ప్రభావంపై స్పందిస్తూ డిప్యూటీ సీఎం హ్యాండిల్ లో ఒక పోస్టు చేశారు. అందులో ఏముందన్నది యథాతథంగా చూస్తే.. ఎప్పటికప్పుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షిస్తున్నారు. భారీ వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రతి జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు, జిల్లా పరిషత్తుల్లో అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. - మండల స్థాయి, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తక్షణ స్పందనకు బృందాలు సిద్ధంగా ఉంచారు. ప్రతి 6 గంటలకు ఒకసారి టెలీ కాన్ఫరెన్సుల ద్వారా అన్ని జిల్లాల బృందాలతో పర్యవేక్షణ, సమన్వయం చేసుకోవడం నిరంతరాయంగా కొనసాగుతుంది. ప్రభావిత ప్రాంతాల కోసం 300 ప్రత్యేక బృందాలకి అవసరమైన సిబ్బందినీ, వారికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేయడమైనది. ప్రతి బృందంలో ముగ్గురు పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, సంబంధిత పరికరాలు (హై ప్రెషర్ క్లీనింగ్ యంత్రాలు, కత్తెరలు, తాడు, ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబింగ్ సాధనాల కిట్లు) మరియు పదార్థాలు (బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ లిక్విడ్, మలథైన్, సోడియం క్లోరేట్, ఫినాయిల్ మొదలైనవి) ఉంటాయి. - నిల్వ నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిరోధించేందుకు కాలువలు, ట్యాంకుల సమయానుకూల శుభ్రతను ఫ్రోన్ డాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షించబడుతుంది. తక్షణంగా చెత్త కుప్పలను తొలగించడం కూడా అత్యవసరమని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రభావిత ప్రాంతాల్లో తాగు నీరు క్యాన్లు, తాగు నీటి ప్యాకెట్లు సరఫరా చేయడం జరుగుతోంది.

## జలదిగ్బంధనంలో బెజవాడ

మరో కారణం ఉందంటున్నారు. భారీ వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు వద్ద బుడమేరుకు గండి పడింది. దీంతో.. వరద తీవ్రత పెరిగింది. వెలగలేరు వద్ద షట్టర్లు ఎత్తకపోతే ఎగువ ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్న వాదన వచ్చింది. ఈ నేపథ్యంలో అధికారులు తీసుకున్న నిర్ణయం తాజా దుస్థితికి కారణమంటున్నారు. వెలగలేరు వద్ద షట్టర్లను ఎత్తకపోతే.. క్రిష్ణా వరద వెనక్కు తన్ని ఎన్టీటీపీఎస్ ప్లాంట్ లోకి నీళ్లు చేసే ప్రమాదం ఉందని.. అదే జరిగితే ఇబ్బందికర పరిస్థితి ఉంటుందన్న ఉద్దేశంతో అధికారులు వెలగలేరు వద్ద 11 షట్టర్లను 11 అడుగుల ఎత్తుకు ఎత్తి దిగువకు వరద నీటిని వదిలేశారు. ఒక్కసారిగా వచ్చి పడిన ప్రవాహంతో విజయవాడ నగరం మునిగిపోయింది. ఎన్టీటీపీఎస్ ప్లాంట్ లోకి వరద నీరు చేరితే జరిగే నష్టాన్ని నివారించటానికి వచ్చిన ఒత్తిళ్లతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతునవారు. శనివారం రాత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో విజయవాడ మొత్తాన్ని వరద ముంచెత్తింది. మొత్తం బెజవాడ జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన పరిస్థితి.

## ఎటుచూసినా వరద..

జిల్లాలోని కొన్ని ప్రాంతాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఖమ్మం అయితే అతలాకుతలం అవుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ లో అటవీ విస్తీర్ణం అధికంగా ఉండే మహబూబాబాద్ కూడా వరదలతో అల్లాడుతోంది. వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అయితే, విచిత్రంగా హైదరాబాద్ కు వర్ష ప్రభావం పెద్దగా లేదు. నగరంలో వర్షాలు కురిసినా అన్ని ప్రాంతాల్లోనూ సమంగా లేదు. ఉదాహరణకు జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆదివారం రాత్రి వర్షం ముంచెత్తినా.. ఖైరతాబాద్ కు వచ్చేసరికి అంత ప్రభావం లేదు. ఇక శివారు ప్రాంతాల్లోనూ వర్షం తీవ్రత తక్కువే.

## పవన్ జన్మదిన వేడుకలు

ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి వెన్ను వలె దన్నుగా నిలిచి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుం దన్నారు. ఎదిగే కొద్ది వదగాలన్న చందనంగా పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజల మనసుల్లోకి చొచ్చుకొని పోతున్నారని, ఊరు వాడ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లాలన్నా చెట్లు నరికి వేస్తూ పరదాలు కట్టుకొని వెళ్లేవారని దీంతో పర్యావరణ పూర్తిగా దెబ్బతిని మానవజాతి మనుగడకే ముప్పు వాటిలిందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రాయే లక్ష్యంగా ముందుకు వెళు తుందని నియోజకవర్గంలో సుమారు 15 లక్షల మొక్కలు నాటడానికి సంకల్పం చేస్తున్నామని దీనిలో భాగంగా త్వరలో లక్ష మొక్కలు మొక్కలు నాటడానికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో నర్సరీలు పూర్తిగా అటకెక్కాయ్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నర్సరీలు పునర్ధరించి రైతులకు ఉచితంగా మొక్కలు అందజేస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశాల మేరకు అమరావతిలో వరద బాధితులకు ఆహారాన్ని త్రాగునీరుని అందిస్తున్నామన్నారు. అనంతరం కోరుకొండ తాసిల్దార్ కార్యాలయంలో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 19 మందిపై కేసు కొట్టివేత

జరిగింది.దాదాపు 12 సంవత్సరాలకు (పుష్కర కాలం) పైగా రామచంద్రపురం కోర్టు చుట్టూ తిరగడం జరిగింది. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఈ కేసును కొట్టేయడం జరిగింది.ఈ కేసు కొట్టివేతపై ఏఐకెఎమ్ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం,పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు హర్షం వ్యక్తం చేశారు.ఈ కేసును వాదించిన సీనియర్ లాయర్లు నీలం మధుసూదన్ రావు,పచ్చిమళ్ల సంపతరావు' సూరంపూడి సత్యనారాయణ,నీలం స్నేహలతలకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ల గ్రామంలోని 22 మంది బలహీన వర్గాల పేదలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన స్థలములో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారిపై ఆనాడు రెవిన్యూ యంత్రాంగం, పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు.నాడు ఎమ్మెల్యేగా ఉన్న తోట త్రిమూర్తులు గ్రామ పెత్తందారులు కలిసి పేదలను అక్కడ లేకుండా చేయడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) కడతామని కుట్ర చేశారని అన్నారు.పి హెచ్ సి కట్టిన మూడొంతుల స్థలం నేటికీ ఖాళీగానే ఉందని అన్నారు. అంతకుముందు 1989లో పేదల పట్టాలను రద్దు చేయించిన ఘనత మంత్రిగా పనిచేసిన పిల్లి సుభాష్ చంద్రబోస్ దేనని విమర్శించారు.పార్టీలు నాయకులు మారినా వెల్ల గ్రామంలో ఈ 22 మంది పేద లబ్ధిదారులకు న్యాయం జరగలేదని అన్నారు.వీరికి అండగా రైతు కూలీ సంఘం నిలబడిందని,బాధితులు కోర్టులను సైతం ఆశ్రయించడం జరిగిందని.ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత ఈ స్థలాలు ఖాళీ చేయించాలని ఉన్న దుర్మార్గంగా వ్యవహరించారని, గుడిసెలు కూల్చి వేశారని అన్నారు.ప్రజా ఉద్యమాలపై పేదల పోరాటాలపై రెవెన్యూ యంత్రాంగం,పోలీసులు అక్రమంగా కేసులు బనాయించిన అవి నిలబడవనడానికి ఈ కేసు తీర్పే నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## సమిష్టి కృషితో రాష్ట్రాభివృద్ధి

సత్యప్రభ మాట్లాడారు. నేత్ర వైద్య, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలను మన నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోనూ ఇంకా విరివిగా నిర్వహించాలని ఆమె పిలుపును ఇచ్చారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహణలో తాను ముందుంటూ ప్రజలు అందరికీ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు లోతట్టు ప్రాంతాల జన జీవనం జల మయం అయ్యిందని, ఈ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో కూటమి నాయకులు పర్యటించి, నియోజకవర్గంలోని బాధిత ప్రజానీకానికి అవసరమైన సహాయ, సహకారాలను అందించాలని ఎన్.డి.ఎ. శ్రేణులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. అనంతరం వరుపుల తమ్మయ్య బాబు కూడా తన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శంఖవరం మండలం కత్తిపూడి పాత కొత్తూరు రావి చెట్టు చెరువు గట్టున ఉదయం 10.30 గంటలకు నిర్వహించిన పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు, మొక్కలను నాటే కార్యక్రమం లో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. ఆ ప్రాంతంలోని మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను ఎన్.డి.ఏ. శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. చాలా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. నీరు దిగువకు వెంటనే పారేలా చర్యలు చేపట్టాలని, సాధారణ స్థితికి ఆ ప్రాంతాలను తీసుకు రావాలని, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అప్పటికప్పుడు ఎమ్మెల్యే జేసిబిని తెప్పించారు. స్పందించిన అధికారులు వెంటనే తగిన సహాయక చర్యలను చేపట్టారు. అంతే గాకుండా వర్షాలకు దెబ్బ తిన్న ప్రాంతాల్లో అవసరమైన చోట ప్రజలకు తగు సహాయ, సహకారాలను అందించాలని ఎన్.డి.ఏ. శ్రేణులను ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. ఈ సందర్భంగా ఎన్.డి.ఏ. శ్రేణులు ఎమ్మెల్యే సత్యప్రభకు శాలువాలను కప్పి, పుష్ప గుచ్ఛాలను బహూకరించి ఘనంగా సన్మానించారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ నేతృత్వంలో శంఖవరంలోని ఆయన స్వగృహం వద్ద సాయంత్రం 5 గంటలకు, శంఖవరం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మధ్యవీ ధి రామాలయం వద్ద సాయంత్రం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 53 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో ఎన్.డి.ఏ. భాగస్వామ్య పార్టీలైన భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## జన్మదిన వేడుకలు





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన కార్యకర్తలు మండల కేంద్రం రాయవరం లో ఘనంగా నిర్వహించారు. మండలంలో సోమవారం డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ నాయకుల చిన్ని ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆరోగ్య, ఆనందాలతో వర్ధిల్లాలని ఈ సంద ర్భంగా పలువురు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ జన్మదిన పుర స్కరించుకుని సుమారు 31 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉండవిల్లి రాంబాబు, ఉండవిల్లి శ్రీను, చల్లా సత్యనారాయణ, వలి, దేవి శెట్టి కోటేశ్వరరావు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా

## మోటూరి దంపతులు ప్రత్యేక పూజలు



**అమలాపురం, విశ్వంవాయిస్ :** డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం రూరల్ మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా అమలాపురం రూరల్ మండలం చిందాడ గురువు ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు అయినవిల్లి వినాయక గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు పెదప్రజలుకు అన్నదాన కార్యక్రమం చేపట్టి, అనాథ ఆశ్రమంలో బోజ నాలు ఏర్పాటు చేసి అనేక సేవ సేవా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా మోటూరి కనక దుర్గ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా అనేక సేవలు చేసి నిత్యం ప్రజల కోసం జీవించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పవన్ కళ్యాణ్ ఆశయాలు కోసం మేమంతా సైనికుల్లా పని చేస్తామని, నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో పవన్ కళ్యాణ్ ఉండాలని అయినవిల్లి వినాయక గుడిలో ప్రత్యేక పూజలు చేపించామని ఆదంపతులు తెలియజేశారు.

### ఘనంగా రాయవరంలో

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన రాయవరం గ్రామ వైసిపి నాయకులు తేతలి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 1978లో తొలిసారిగా పులివెందుల శాసనసభ నియోజకవర్గం నుంచి శాసనసభలో అడుగుపెట్టిన రాజశేఖరరెడ్డి మొత్తం 6 సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా, 4సార్లు కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆయన పోటీచేసిన ప్రతి ఎన్నికలలోనూ విజయం సాధించారని తెలియజేసారు. 1989-94 మధ్య ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నించినా అవకాశం రాలేదు.1999లో మళ్ళీ శాసనసభకు ఎన్నికై ప్రతిపక్షనేతగా ఉంటూ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వ్యూహం రచించాడు. 2003లో మండు వేసవిలో 1460 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర చేసి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రచారం అతని విజయానికి బాటలు వేశారన్నారు. 2004 ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు పొందడంతో ముఖ్యమంత్రి పీఠం వై.ఎస్.రాజశేఖరరెడ్డికే దక్కింది. ఆయన సెప్టెంబర్ 2, 2009న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి హాజరవడానికి వెళ్తూ నల్లమల అడవులలో హెలికాప్టర్ ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యాడని తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నౌడు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, రాయవరం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమలంపూడి గంగాధర్ రెడ్డి, గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేతలి సుబ్రామిరెడ్డి,మాజీ ఏఎమ్సి చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు,మాజీ ఉప సర్పంచ్ బొడ్డు శ్రీను,గ్రామ నాయకులు కొల్లు రాంబాబు,పిఎస్ఆర్, అడ్వకేట్ సురేష్ కుమార్,మందపల్లి కొండలరావు,చంద్రమళ్ళ చిన్నవీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## క్షమాపణ

జీవితంలో కొన్నిసార్లు తప్పులు, పొరబాట్లు సహజం. పశ్చాత్తాపపడే సందర్భాలూ ఎదురవుతాయి. అలాంటప్పుడు మన పశ్చాత్తాపాన్ని వ్యక్తీకరించే శక్తివంతమైన సాధనం క్షమాపణ. ఎదుటివారితో మూరంగా ప్రవర్తించినప్పుడో, వారికి నష్టం కలిగించినప్పుడో పశ్చాత్తాపపడతాం క్షమాపణలు కోరతాం. ఆ క్షమాపణ హృదయపూర్వకంగా వుండాలి. ఆ భావన గుండె లోతుల్లోంచి రావాలి. కానీ, పదేపదే తప్పులు చేస్తూ క్షమాపణలు కోరుతుంటే, దానికి విలువ, నమ్మకం వుండవు. 'క్షమాపణ అంటే-కొత్త ఆరంభం కోసం మరొక అవకాశం' అంటారు దక్షిణాఫ్రికా ఆంగ్లికన్ బిషప్ డెస్మండ్ టుటు. నమ్మకం దారుణంగా దెబ్బతిన్న చోట క్షమాపణకు అర్థం వుండదు. 'అతిగా క్షమాపణలు చెప్పడం నాయకుల నిజాయితీని ప్రశ్నార్థకం చేస్తుంది' అంటారు ఐరిస్ సాఫ్ట్‌వేర్ సంస్థ యజమాని శరద్ వర్మ. ప్రధాని నరేంద్రమోడీ శివాజీ విగ్రహాన్ని ప్రారంభించిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయిన ఉదంతంపై క్షమాపణలు చెప్పారు. అదే సందర్భంలో కొంతమంది వీర సావర్కర్‌ను సైతం అవమానిస్తూ వుంటారని, అందుకు వారు క్షమాపణలు మాత్రం కోరరు' అని విమర్శించారు. సావర్కర్‌ను స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో నిలపాలన్న ఆయన తాపత్రయం, నేను కాబట్టి క్షమాపణలు చెప్పాను అన్న అతిశయం కనిపిస్తోంది తప్ప పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పినట్లుగా లేదు. గతేడాది ఎన్నికల ముందు హడావుడిగా శివాజీ విగ్రహం పెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. మళ్లీ ఇప్పుడు మహారాష్ట్రతో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో విగ్రహం కూలిపోవడంతో తప్పనిసరై క్షమాపణలు చెప్పినట్లుగా కనిపిస్తోంది. గతంలోను పలుమార్లు క్షమాపణలు చెప్పిన సందర్భాలున్నాయి. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిన సందర్భంలో 'రైతులను ఒప్పించలేక పోయాను క్షమించండి' అంటూ ఆ చట్టాలను విరమించు కున్నారు. కాని, వాటి సారాంశాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకుంటున్నారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించినందుకు క్షమాపణలు కోరారు. ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బంది కలిగిందని క్షమాపణలు కోరారు. ప్రజలకు జరిగిన నష్టానికి ఏనాడూ క్షమాపణలు చెప్పని మోడీ ఇప్పుడు చెప్పడం మొసలి కన్నీరులా కనిపిస్తున్నది. నిజానికి మోడీ క్షమాపణలు చెప్పాల్సి వస్తే చాలా వాటికి చెప్పాలి. ఆరడుగుల శివాజీ విగ్రహానికి మాత్రమే అనుమతి వుంటే, 35 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి, రూ.2.44 కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఢిల్లీ చుట్టూ వేలాది రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెలల తరబడి ఆందోళన చేసినా 'రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి'లా మౌనంగానే వున్నారే తప్ప ఒక్క మాటా పలకలేదు. నోట్ల రద్దు వల్ల దేశ ప్రజలంతా ఇబ్బందులు పడ్డారు. అనేకమంది చనిపోయారు. మణిపూర్‌లో మారణహోమం జరుగుతున్నా, మహిళను వివస్త్రను చేసి రోడ్డుపై పరుగులెత్తించారు. మైనారిటీలపై అనేక మూకదాడులు జరిగినా, 'లైంగిక వేధింపులకు గురవుతున్నాం..కాపాడండని రెజ్లర్లు నిరసన దీక్ష చేసినా నిర్భయ నుంచి కోల్‌కతాలో జరిగిన అభయ ఘటన వరకు మోడీ చాలా వాటికి క్షమాపణలు చెప్పాలి. మన ప్రవర్తన తప్పు అని గ్రహించినప్పుడు పశ్చాత్తాపపడటం, క్షమాపణ చెప్పడం నిజాయితీకి నిదర్శనం. తప్పు చేసినప్పుడు క్షమాపణ చెప్పడం నేర్చుకోవడం, అతిగా క్షమాపణ చెప్పడం మానుకోవడం నాయకత్వ లక్షణాన్ని మెరుగు పరుస్తుంది. అంతేగాని, జవాబుదారీ తనాన్ని విస్మరించేదిగా వుండకూడదు. 'తప్పు చేస్తున్న వాళ్ల చరిత్రలు పవిత్రమైతే, తప్పు చెల్లించేందుకేబాధా లేదు' అంటారు రచయిత సాధు సుబ్రహ్మణ్య శర్మ. ఏ రంగంలోనైనా పొరబాటు నిర్ణయం తీసుకున్నప్పుడు హృదయపూర్వకంగా క్షమాపణలు చెప్పడం అంటే బాధ్యతాయు తమైన నాయకత్వ పటిమను నిరూపిస్తుంది. చిత్తశుద్ధి లోపించినప్పుడు ఒకే మాట ఎన్నిసార్లు చెప్పినా దానికి విలువ వుండదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

అమలాపురంలో జనసేన పార్టీ అధినేత పుట్టినరోజు సందర్భంగా

# జనసేన నాయకులు పలు సేవాకార్యక్రమాలు



**అమలాపురం, టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం జనసేన నాయకులు పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు .దానిలో భాగంగా మూడవ రోజులో భాగంగా సోమవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలో అమలాపురం ఏరియా హాస్పిటల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, తూము రమేష్, గండి స్వామి, పిండి రాజా, సూద చిన్న, దూలం బుజ్జి, కుంపట్ల రమేష్, అకొండి నారాయణ మూర్తి, ఆశెట్టి ఆదిబాబు, అర్లపల్లి దుర్గ, గుండుమోగుల బాలరాజు, నిమ్మన అఖిల్, గుర్రం మహేష్, అల్లాడి సోంబాబు, నల్ల స్వామి, దున్నాల దుర్గ, జంగా అబ్బాయి వెంకన్న, బొర్రా ఈశ్వరరావు, నల్ల మల్లి, వలవల శివరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమలాపురంని హై స్కూల్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా అమలాపురంని హై స్కూల్ సెంటర్లో ఆయన విగ్రహానికి మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా విశ్వరూప్ మాట్లాడుతూ రాజశేఖర రెడ్డి పరిపాలన ఒక స్వర్ణయుగం లాంటిదని ఆయన పరిపాలనలో బడుగు బాలహీన వర్గాల ప్రజలు సఖల సంతోషాలతో వున్నారని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఏకైక ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, జడ్పిటిసిలు పందిరి శ్రీహరి కొనుకు గౌతమీ, నేతలు రుద్రరాజు నానిరాజు, మట్టపర్తి నాగేంద్ర, చెల్లుబోయిన శ్రీను, కూడుపూడి బాబు, వంటెద్దు వెంకన్న నాయుడు, గొవ్వాల రాజేష్, చిట్టూరి పెదబాబు, కుడుపూడి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్.రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఆఫీసులో కొణి దల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక లకు జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ హాజర య్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబి రాన్ని సందర్శించారు ఏరియా ఆసుపత్రి సిబ్బంది భారతీయ నేత్రదాన పక్షోత్సవాలు మంత్రి చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి విజయంలో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. అలానే వెల్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు మంత్రి సుభాష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు.అనంతరం మొక్క లు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లా డుతూ తన విజయంలో కీలకపాత్ర పోషించి అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలకు శిరసు వంచి కృతజ్ఞత తెలియ జేసుకుంటున్నానని తెలియజేశారు. హసన్ బాద గ్రామంలో గ్రామ జనసేన పార్టీ కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడు కలు చాలా ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ హసన్ బాద గ్రామ జనసైనికులతో కలిసి భారీ బాణాసంచా మంగళ వాయిద్యాల మధ్య కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. అనంతరం హసన్ బాద గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రాజోలు నియోజకవర్గంలో దిగవంత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం అధ్యక్షులు అడబాల బ్రహ్మాజీ ఆధ్వర్యంలో జరిగిన మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వృద్ధులకు దివ్యాంగులకు సుమారు 100 దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ మంత్రి రాజోలు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గొల్లపల్లి సూర్యారావు.ఈ కార్యక్రమంలో కట్టా శ్రీనివాసరావు, బొలిశెట్టి. భగవాన్,కొల్లా బత్తుల కుమార్,కట్టంశెట్టి ఆదిత్య, సూరిశెట్టి.బాబీ,గుబ్బల రోజారమణి మనోహర్,చెల్లింగి ఈశ్వరి,మంగెన సింహాద్రి,నల్లి డేవిడ్,తాడి సహదేవ్,రొక్కాల సందీప్,నల్లి ఆశీర్వాదం, నక్క రామారావు,నేతల నాని,జిల్లెల్ల ఉదయ్ కుమార్,గుర్రం రాజు,చెల్లంగి నవీన్ ప్రసాద్,యాండ్ర ,కొల్లా బత్తుల రాజు కాటన్,జడ్పిటిసిలు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల రథసారథి డాక్టర్ వైయస్సార్

## ఘనంగా వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు : జక్కంపూడి రాజా



**కోరుకొండ, విశ్వంవాయస్ న్యూస్:** సంక్షేమ పథకాల రథసారథిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని రాజానగరం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా కొనియాడారు. సోమవారం మండలంలోని కాపవరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజా మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 108 సేవలు, రైతులకు ఉచిత విద్యుత్తు, నిరుపేద పిల్లలకు ఫీజు రీఎంబర్స్మెంట్, తెలుగు ప్రజల చిరకాల స్వప్నం పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణం చేసిన మహోన్నత వ్యక్తిగా తెలుగువారి గుండెల్లో నేటికీ సజీవంగా వెలుగొందుతున్న స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.దోసకాయలపల్లి గ్రామంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవను కొనియాడుతూ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. మధురపూడి గ్రామంలో వైయస్ఆర్సీపీ నాయకులు గణేశుల పోశయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా గత ప్రభుత్వాల కంటే మిన్నగా అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కడవల శివ, కర్రి వెంకటేశ్వరరావు, గొల్లవిల్లి మురళి, కోన శ్రీనివాస్, గడమళ్ళ అప్పారావు, బత్తిన త్రిమూర్తులు, ఆకుల శ్రీను, మేడిశెట్టి అంజి, బోలా రమేష్, గణేశుల రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అలరించిన ఆలయనృత్యం




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** విఖ్యాత నాట్యపం డితుడు, నర్తన యోగిగా పేరొందిన డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ పునఃసృష్టి చేసిన ఆలయ నృత్య ప్రదర్శన అద్భుతంగా జరిగింది. శ్రీ సద్గురు సన్నిధి నెలవారీ కార్యక్రమంలో భాగంగా గోదావరి గట్టున ఉన్న శ్రీత్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో డాక్టర్ సప్పా శిష్యులు 12 మంది ఆగమనర్తన రీతిలో ఆలయ నృత్యాన్ని ప్రదర్శించారు .తొలుత కుంభహారతితో ఆరుషి ప్రవే శించగా భువన, రిషి హాసిని, ఆరుషి, శరణ్య, నయనిక, నవ్యశ్రీ, అశ్రిత పుష్పాంజలి సమర్పించారు. అద్వితచారి నృత్యాన్ని కీర్తి, జ్ఞాన అక్షర, కామాక్షి, తేజశ్రీ, పరిణిత రసరమ్యంగా నర్తించారు.సప్పా పరిశోధనాఫలం పంచభూత నర్తనం, బ్రహ్మ కడిగిన పాదం తదితర కీర్తనలు అద్భుతంగా నర్తించి నవరసాలు పండించారు. నృసింహుని రౌద్రం, రాముని సౌమ్యం,కృష్ణుని చిలిపి తాండవం, అహల్య ముగ్ధమోహనత్వం ప్రేక్షకులను అలరించి తన్మయం గావించాయి.ఈ ప్రదర్శనను ఆద్యంతం తిలకించి పులకించి పోయారు. సద్గురు సన్నిధి స్థాపకులు మధుసూదనరావు తదితర ప్రముఖులు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ను ఘనంగా సత్కరించి,12 మంది నర్తకీమణులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు.

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన

# ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** రంపచోడవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంపచోడవరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాబోలు శ్రీనువాసరావు మరియూ వారి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధి గా రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ లు పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆడబాల బాపిరాజు, సిద్దా వెంకన్న దొర, చోటు భాయ్, గల్లా సత్తి బాబు జనసేన నాయకులు రాజ శేఖర్ రెడ్డి, బొమ్మి శెట్టి రమణి, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామచంద్రపురంలో మహా నేత

# వైఎస్ఆర్ వర్ధంతి



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణం గాంధీనగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సూర్య ప్రకాష్ మరియు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పది నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెల్లూరులో పవర్ స్టార్ జన్మదిన వేడుకలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు , మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులతో కలసి చెల్లూరు గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడ్డగళ్ళ నరేష్, సుంకర సంతోష్, వల్లూరి సత్యప్రసాద్, దాలిపర్తి శ్రీను, తలాటం వెంకటేష్, నూని ఏసుబాబు, చంద్రు రాజు, నూని శ్రీదేవి, మోరంపూడి రాజ్ కుమార్, చంద్రు రాము, డ్రైవర్ శ్రీను, కాదా శ్రీను, మామిడిశెట్టి రామకృష్ణ, దేవు శ్రీను, బవిరిశెట్టి అప్పారావు, పసల విధ్యాధర్, మురకొండ విజయదుర్గారావు, సింగిడి అర్జియ్య, పేలూరి రామకృష్ణ, మందాది సుబ్బారావు, దార్ల సుధీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, తదితర్లు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలను పరిశీలించిన జిల్లా అధికారి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామాన్ని జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎన్.మల్లిఖార్జనరావు సోమవారం సందర్శించారు. అధిక వర్షాల నేపథ్యంలో పామాయిల్ తోటలను, ఆ తోటల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్న కూరగాయల పంటలను ఆయన పరిశీలించారు. వర్షాలు ఆగిన వెంటనే మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ ను లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ళలో వేయాలని రైతులకు తెలిపారు. పొలంలో ఎక్కడైన నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శంఖవరం, రౌతులపూడి మండలాల ఉద్యానవన శాఖాధికారి హెచ్.అరుణ్ కుమార్, రైతు సేవా కేంద్రం అధికారిణి శ్రావణి, పతంజలి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ అధికారులు సత్యనారాయణ, వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ సెప్టెంబర్/3/2024


www.viswamvoice.com

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్
# కృష్ణార్జునుల్లా పనిచేస్తున్నారు

**పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, అనుశ్రీ సత్యనారాయణ, వై.శ్రీను**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను స్థానిక తాడితోటలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆటో ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు, నాగరాజా ఫైనాన్స్ అధినేత వల్లేపు మంగరాజు, టిడిపి డివిజన్ ఇంచార్జ్, సీనియర్ నాయకుడు రామినేని మస్తాన్ చౌదరి ఆధ్వర్యంలో షెల్టన్ ఎదురుగా భారీ కట్ చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,జనసేన సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ,కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీను ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉదయం నుంచి పెద్ద ఎత్తున అలుపెరగని విధంగా జనసైనికులు వీర మహిళలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మార్పు రావాలని జగన్ ను ఇంటికి సాగనంపాలని పవన్ కళ్యాణ్ కోరుకున్నారని ఆ మేరకు కోటను ప్రభుత్వానికి ప్రజల ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించారని కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. రాజమహేంద్రవరంలో బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను పూర్తిగా నిరోధించి ప్రజలు ప్రశాంతంగా ఉండేలా పనిచేస్తామన్నారు. మంగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో వ్యాపారస్తులు చాలా ఇబ్బంది పడ్డారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యల



పరిష్కారం పై స్పష్టత వచ్చిందని ఇప్పుడు అందరూ ప్రశాంతంగా తమ వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు.మస్తాన్ చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో ఇక్కడికి వచ్చి పవన్ కళ్యాణ్ అండగా నిలిచారని ఆ నాటి నుంచి రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి గురునాథం, మెండా నాగరాజు, వైవిడి ప్రసాద్ భాషా లిమ్రా, తటవర్తి శ్రీను, టిడిపి నాయకులు సూరంపూడి శ్రీహరి, బొర్రా చిన్ని తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పవన్ కల్యాణ్ మరిన్ని
# ఉన్నత పదవులు చేపట్టాలి

**13వ డివిజన్‌లో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు**

**దానవాయిబాబు ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని పలువురు పవన్ కల్యాణ్ అభిమానులు ఆకాంక్షించారు. స్థానిక 13వ డివిజన్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దానవాయి బాబు ఆలయంలో పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగు కుమారి, డివిజన్ జనసేన పార్టీ జన సైనికుడు బుర్రే శ్రీనివాస్ (ఫ్లక్సల వాసు), టీడీపీ నాయకులు బొర్రా చిన్నిబాబు, మస్తాన్ చౌదరి, రాయి అప్పన్న బాబు, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు వై దేవీప్రసాద్ తదితులు స్వామి వారికి పాలాభిషేకం చేసి, 108 కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం బుర్రే శ్రీనివాస్, బొర్రా చిన్ని మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పుట్టిన రోజును పురష్కరించుకుని ప్రతి ఏటా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించే వారమని, అయితే ఈ ఏడాది ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా విజయవాడలో చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో నిరాడంబరంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పవన్ కల్యాణ్ కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్ని, శివ, రామకృష్ణ, కొండ, బత్తిన భాస్కర్, అధిక సంఖ్యలో పవన్ కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సెక్రటరీ బండి వీరన్న



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం పురపాలక సంఘంలో సెక్రటరీ గా పనిచేస్తున్న బండి వీరన్న శనివారం పశ్చిమ గోదావరి జిల్లా,ఆచంట మండలం, కోడేరు గ్రామంలోని తీవ్ర అనారోగ్యం కారణంగా కుమారుడు ఇంటి వద్ద ఉండి,వైద్యం చేయించు కుంటున్న కురసాల రత్నం కు ప్రభుత్వ పింఛను డబ్బులు రూ.4000 ను అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు.గత నెల వరకు అమలాపురం పట్టణం లోని 6వ వార్డ్ ,వి.ఎం రంగా నగర్ వీదిలో ఉండి,పెన్షన్ డబ్బులు తీసుకునే కురసాల రత్నం తీవ్ర అనారోగ్యానికి గురై, ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, కోడేరు గ్రామంలో ఆమె కుమారుడి ఇంటి వద్ద మంచంపైనే ఉంటూ, వైద్యం చేయించుకుంటు న్నారు. కురసాల రత్నం కుమారుడు వెంకట రత్నం తన తల్లి లేవలేని పరిస్థితులలో ఉన్నారని,ఇంటికీ వచ్చి పింఛను డబ్బులు అందచేయవలిసిందిగా సెక్రటరీ బండి వీరన్న కు విన్నవించడంతో , శనివారం ఉదయాన్నే అమలాపురం పట్టణంలో తన క్లస్టర్స్ పరిధిలో పింఛను దారులందరికి పింఛను డబ్బులను అందచేసి,మధ్యాహ్నం సెక్రెటరీ బండి వీరన్న పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం దొడ్డిపట్ల గ్రామం నుండి గోదావరి పడవ మీద ప్రయాణం చేసి,అక్కడ నుండి కోడేరు గ్రామం వెళ్లి,సాయంత్రం 6 గంటలకు పింఛను డబ్బులు అందచేసి,వర్షం కారణంగా పడవ అందుబాటులో లేకపోవడంతో తిరుగు ప్రయాణంలో పశ్చిమ గోదావరి జిల్లా పెదమల్లం, నడిపూడి, సిద్ధాంతం మీదగా ఇంటికి చేరుకున్నారు.భారీ వర్షంలో కూడా వేరే జిల్లా వెళ్లి , కురసాల రత్నం కి పింఛను డబ్బులను అందచేసి, మానవత్వాన్ని చాటుకున్న సెక్రటరీ బండి వీరన్న కు కురసాల రత్నం కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియచేశారు.మున్సిపల్ కమీషనర్ ,అధికారులు అభినందించారు.

### జనసేన నాయకుడు గుత్తల నాగరాజు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్
## పుట్టిన రోజు వేడుకలు



**అమలాపురం, విశ్వం వాయిస్ :** డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం రూరల్ మండలం తాండవపల్లిలో జనసేన నాయకుడు గుత్తల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారీకేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.భారీగా బాణసంచ కాల్చి అభిమానం చాటుకున్నారు..ఈ సందర్భంగా గుత్తల నాగరాజు మాట్లాడుతూ పెద ప్రజలు కష్టాలు తెలిసిన నాయకుడుగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సిద్ధాంతం తో ప్రజలు అండగా నిలుస్తూ డిప్యూటీ సీఎం గా ప్రజలు అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలు కోసం మేమంతా సైనికుల్లా పని చేస్తామని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పవన్ కళ్యాణ్ ఉండాలని అయిన కోరారు. ఈ కార్యక్రమానికి అమలాపురం అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు లింగోలు పండు, నాగ మనసా, కైరం సత్తిబాబు,రాము, దొరబాబు,కందిగట్ల దిలీప్ మరియు జనసేన నాయకులు టిడిపి నాయకులు అది సంఖ్యలు పాల్గొన్నారు.

### 15వార్డ్ ఇంఛార్జి ఇంద్ర ఆద్వర్యంలో
## ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

**మానవతావాది గొప్ప మనసు ఉన్న నేత పవన్ కళ్యాణ్ : అనుశ్రీ సత్యనారాయణ**
**పేద మహిళలకు చీరలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు15వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ ఇంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అను శ్రీ సత్యనారాయణ, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ కార్పొరేషన్ అధ్యక్షులు వై. శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు లో భాగంగా పావురాలను పైకి వదిలారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలు నాటారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మానవతావాది గొప్ప మనసు ఉన్న నేత పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా గత రెండు రోజులుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పవన్ కళ్యాణ్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 15 వార్ ఇంచార్జ్ ఇంద్ర, జనసేన నాయకులు బంగారు నాగేశ్వరరావు, జనసేన వీర మహిళలు కిలారి దుర్గ, ముత్యాల దుర్గ, హేమంత్, బంగారు విజయసాగర్, బంగారు సూర్య చంద్ర, అంబికా, సింధు తదితరులు పాల్గొన్నారు.

### కుర్మాపురంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాయవరం, విశ్వంవాయిస్‌న్యూస్ :** రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కూర్మాపురం దేవి సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ , మాజీ ఎం.ఎల్.సి వి.వి.వి.చౌదరి పాల్గొన్నారు. తొలుత పార్టీ శ్రేణులతో కలసి జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం కేక్ కట్ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. నిరు పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం పనసయ్య, జంగా రామకృష్ణ, చిక్కం మహేష్, పైడికొండల ప్రకాష్, నడిపిల్లి సతీష్, గుణ్ణం బాబు రావు, రాయుడు సురేష్, మందపల్లి సతీష్, తవిటికి శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్ జానకిరామయ్య, మతుకుమిల్లి భాస్కరరావు, గుణ్ణం సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

### లోతట్టు ప్రాంతాల బాధితులకు
# అండగా ఉంటాం
### సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

**45వ డివిజన్‌లో నిత్యావసరాల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** లోతట్టు ప్రాంతాల్లోని బాధితులకు తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నీట మునిగి ఇబ్బందులుపడుతున్న స్థానిక 45వ డివిజన్ ఇందిరానగర్, శ్రీలంక (రాజీవ్ నగర్) ప్రాంతాల్లోని ప్రజలను ఆయన పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు, అలాగే రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ సంయుక్తంగా సమకూర్చిన నిత్యావసరాల కిట్లను సుమారు 250 కుటుంబాలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొయ్యల రమణ, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు తదితర నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల తాము, తమ ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉందన్నారు. వర్షాల కారణంగా నగరంలో నీట మునిగిన ప్రాంతాలను పర్యవేక్షించి స్థానిక ప్రజలకు కావాల్సిన సహాయక చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు సూచిస్తున్నామన్నారు. వైరల్ ఫీవర్లు వ్యాప్తి చెందకుండా చూడాలని, ఆయా ప్రాంతాల్లో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి రోజు సాయంత్రం నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించామన్నారు. వైరల్ ఫీవర్ల పట్ల ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని, కాచి చల్లార్చిన గోరు వెచ్చని నీటి మాత్రమే తాగాలని సూచించారు. ఆరోగ్యం విషయంలో ఏ చిన్న పాటి తేడా వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు ఇటువంటి లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టకుండా అనాలోచిత పనులను చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. విజయవాడలో వరదల నేపథ్యంలో చోటు చేసుకున్న ఘటన పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. విజయవాడలో సహాయక చర్యల కోసం రాజమండ్రి నగర పాలక సంస్థ నుంచి సిబ్బంది వెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం

**రైతు నేస్తం ఆరోగ్యశ్రీ ప్రధాత వైయస్సార్ : చెల్లుబోయిన,గొందేసి**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ బొమ్మూరులో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సేవా మూర్తి గొందేసి శ్రీనివాసులురెడ్డి క్షీరాభిషేకం చేసి అనంతరం పూలమాల క్రితం చేశారు. విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.వేణు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా ప్రదాతగా చరిత్రలో నిలిచిపోయిన ఘనత వైఎస్ఆర్ కే చెందుతుందని గొందేసి మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలోనే కార్యకర్తలు మనోధర్యంతో ముందుకు రావాలని వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చారు నక్క రాజబాబు మాట్లాడుతూ వైయస్సార్ వంటి మహానేత తో ప్రయాణం చేసిన రోజులు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు ట్రేడ్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల కోసం కార్మికుల కుటుంబం కోసం నిరంతరం శ్రమించే నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారి అడుగుజాడల్లోనే వారి తనయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్ష నిలబడే ఏకైక నాయకుడు అని అను అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీ సభ్యులు సీనియర్ నాయకులు వెనుముల త్యాగరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రీజినల్ కోఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, జిపిఆర్ జడ్పీ హైస్కూల్ మాజీ చైర్మన్ కాకులపాటి కుమార్,ఎంపీపీ స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మరిడాపు శేఖర్,నక్క రాజేంద్ర, సూరంపూడి ప్రకాష్, దాకే శ్రీను రెడ్డి ,ప్రసాద్, కె.పి నాయుడు,సీతారాం చరణ్, కేత గిరి,హక్కు మహంతి శ్రీను ,జాల మోషే, తోడేటి రాహుల్, పాత బొమ్మూరు చెల్లిబోయిన గణేష్ హార్లిక్స్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్ద కార్మిక నాయకులు మురళి సూరంపూడి గోపి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డా. వైస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం వైస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి వైకాపా నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహానేత చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు గుర్తు చేసుకొని నివాళులు అర్పించారు. ఈకార్యక్రంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సీనియర్ వైసీపీ నాయకులు పి. కే. రావు,పేరి శ్రీను, ఎంపీటీసీల సమైఖ్య అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రశాంత్, కొర్లపాటి కోటబాబు, దొమ్మేటి సత్యమోహన్, మైలే ఆనందరావు, సుధాబత్తుల రాము, ఎం ఎం శెట్టి, కాంధ్రేగులగోపి, గొసింగి బాబులు, నితిపూడి వెంకటరమణ, పితాని కాళీ, రాయుడు షణ్ముఖ, గంటి శ్రీనివాస్, గోగి శ్రీరామ్మూర్తి, కుసుమ వెంకటేశ్వరరావు, వడలి కృష్ణమూర్తి, నూకపెయ్యి సత్యనారాయణ, మట్టా వెంకటేశ్వరరావు, మట్టపర్తి యజ్ఞం , దొమ్మేటి రాధా, నేదునూరి యేసు, ఉందుర్తి నాగబాబు, కుసుమ శ్రీను, కట్ట గోకులే, నాగబత్తుల శ్రీనివాస్, చిల్లె ధనరాజ్, దొమ్మేటి సత్యమోహన్, పితాని మహేష్, వివిధ గ్రామల గ్రామశాఖ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు కార్యకర్త లు పాల్గొని నివాళులు అర్పించారు.

## బొబ్బిల్లంకలో అట్టహాసంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ప్రజల మనిషిగా, సమాజ శ్రేయోభిలాషిగా, జనహితాన్ని కోరుకునే పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని కోరుకుంటూ జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తోట పవన్ కుమార్ గారిని కూటమి నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## కుర్మాపురంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం కుర్మాపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కుర్మాపురం దేవి సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ , మాజీ ఎం.ఎల్.సి వి.వి.వి.చౌదరి పాల్గొన్నారు. తొలుత పార్టీ శ్రేణులతో కలసి జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం పనసయ్య, జంగా రామ కృష్ణ, చిక్కం మహేష్, పైడికొండల ప్రకాష్, నడిపిల్లి సతీష్, గుణ్ణం బాబురావు, రాయుడు సురేష్, మందపల్లి సతీష్, తవిటికి శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్ జానకిరామయ్య, మతుకుమిల్లి భాస్కరరావు, గుణ్ణం సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## మండపేట 30వ వార్డు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండపేట 30వ వార్డు జనసైనికులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ విచ్చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## 2వ వార్డులో పవన్ పుట్టిన రోజు వేడుకలు

**మొక్కల నాటడం, విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రెండో వార్డు నారాయణపురం జనసేన నాయకులు ఆదిబాబు భగవాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ స్కూల్లో మొక్కల నాటి పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనుశ్రీ సత్యనారాయణ, వై శ్రీనివాస్,మానే దొరబాబు, భాష, భద్రరావు ,చంటి పద్మనాభం,వీరబాబు, కుప్పాల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



# పవన్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలి

- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు
- రెండో వార్డులో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పవన్ కళ్యాణ్ ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండపేట పట్టణంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండో వార్డులో గొల్లలగుంట గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ, జనసేన పార్టీ మండపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రెండో వార్డ్ కౌన్సిలర్ చిట్టూరి సతీష్ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ పాఠశాల రోడ్డులో యూత్ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే వేగుళ్ళ, లీలా కృష్ణ కేక్ కటింగ్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం గ్రీన్ క్లబ్ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసిన



మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ పవన్ ఆశయాలు ఎంతో గొప్ప వన్నారు. ఆయన అసలు ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు. అనంతరం సతీష్ ఎమ్మెల్యే వేగుళ్లను, లీలా కృష్ణ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు ఎల్ శ్రీకాంత్, కే ప్రకాష్, ఎం ప్రసాద్, ఎం వీరబాబు, ఏ శంకర్, ఏ వినయ్, డి కిరణ్, హరి, మణి, రవి, టీడీపీ జనసేన నాయకులు శిరంగు ఈశ్వరరావు, బొమ్మన సతీష్ కుమార్, పాలచర్ల శిరీష్, కేతా వెంకటరమణ, బండి గోవిందు, బండి కనకరాజు, గ్రీన్ క్లబ్ సభ్యులు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండపేట నుండి శబరిమలై పవన్ అభిమాని సైకిల్ యాత్ర



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కోసం చేపట్టిన శబరిమలై యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని మండపేటకు క్షేమంగా తిరిగి రావాలని మండపేట నియోజక వర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆకాంక్షించారు. మండపేట పట్టణానికి చెందిన గుండపరెడ్డి శ్రీనివాస్, సతీష్ అనే ఇద్దరు వ్యక్తులు పవన్ కళ్యాణ్ శాసనసభలో అడుగు పెట్టాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామి దీక్షను చేపట్టారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో శాసనసభలో అడుగుపెట్టి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా తమ మొక్కును తీర్చుకునేందుకు ఇరువురు స్వాములు సోమవారం శబరి మలైకు సైకిల్పై యాత్రకు శ్రీకారం చుట్టారు. గుమ్మలేరు రోడ్డులోని అయ్యప్ప ఆలయం నుంచి ఆరంభించిన ఇరువురు స్వాముల సైకిల్ యాత్రను వేగుళ్ళ లీలాకృష్ణ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల నీరాజనాలు అందుకుంటున్న పవన్ కళ్యాణ్ కోసం అయ్యప్ప మాల ధరించి, కేరళలోని శబరిమలకు సైకిల్పై పయనించడం గొప్ప విషయం అన్నారు. ఈ విధంగా రాష్ట్రమంతటా వీరాభిమానులు ఉండడం ఒక్క పవన్ కళ్యాణ్కే సొంతమన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, టౌన్ జనసేన అధ్యక్షులు నామాల చంద్రరావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడిదలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏడిద గ్రామ జనసేనపార్టీ ఆధ్వర్యంలో గ్రామ జనసేన అధ్యక్షుడు రామిశెట్టి రాజా అధ్యక్షతన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ విచ్చేసారు. పంచాయతీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం వాసవిఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. 200 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. లీలాకృష్ణ యువత పవన్ కళ్యాణ్ను ఆదర్శంగా తీసుకుని నిస్వార్థంగా ప్రజలకు సేవ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు పర్వతిని వీర్రాజు, కొలుపోటీ బాబు, మేక జేజిబాబు,గొడవర్తి



ఎర్రబ్బు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గెడా శ్రీనివాస్, జనసేన కార్యకర్తలు జన సైనికులు , పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## సీతానగరం మండలంలో పలుచోట్ల పవన్కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పలు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం కాటవరం గ్రామం , రఘుదేవపురం జనసేన పార్టీ కార్యాలయం మరియు పంచాయతీలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ పాల్గొని ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి వైఎస్..

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట పట్టణంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 28వ వార్డు కౌన్సిలర్ మొండి భవాని మురళి , వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ దుర్గారాణి తో పాటు వైసీపీ యువనేత తోట పృథ్వీరాజ్, పార్టీ సీనియర్ నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాధాకృష్ణ (రాజబాబు) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజరత్న రోడ్డు వైఎస్సార్ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ వైఎస్ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్రమంతా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆయన పాలన అందించారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాలుగా తీర్చిదిద్ది, ప్రజా సంక్షేమానికి ఊపిరి పోసారన్నారు. వైఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహదం చేశాయన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ



వంటి పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచారన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, శెట్టి కళ్యాణి, మందపల్లి రవికుమార్, పిల్లి శ్రీనివాస్, సవరపు సతీష్, వైసీపీ నాయకులు పెంకె గంగాధర్, మీగడ శ్రీనివాస్, పిఠాపురం సత్యనారాయణ, కనికెళ్ళ ప్రసాద్, జొన్నపల్లి సత్తిబాబు, వల్లూరి రామకృష్ణ, సాధనాల శివ భగవాన్, అధికారి శ్రీనివాస్, శెట్టి నాగేశ్వరరావు, వంగా శ్రీనివాస్, సిరిపురపు శ్రీనివాస్, యరమాటి వెంకన్నబాబు, కొడమంచిలి భాస్కరరావు, పెంకే వెంకట్రావు, మట్టపర్తి గోవిందరాజు, యర్రగుంట అయ్యప్ప, రెడ్డి రత్తయ్య, పాలంకి కిషోర్, కోళ్ల శ్రీనివాస్, పసలపూడి శ్రీను, వీరమల్లు శ్రీనివాస్, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే మండల పరిధి 21 గ్రామాల్లో వాడవాడల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మండలంలో ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జన సైనికుడు తోట పవన్ కుమార్ హాజరై వివిధ చోట్ల కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. మండల కేంద్రం నందు జరిగిన గీతా థియేటర్ వద్ద భారీ కేక్ ని కట్ చేసి అభిమానులు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పాల్గొని పవన్ కళ్యాణ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ జరిగిన స్థానిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో నుండి కూటమి తరుపున పోటీ చేసిన బత్తుల బలరామకృష్ణకు సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. పుట్టినరోజు జరుపుకుంటున్న పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడు మరెన్నో ఉన్నత పదవులు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామపంచాయతీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మరింతగా పవన్ కళ్యాణ్ కృషి చేయాలని కోరుకుంటున్నానని పలివెల అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**క్లీన్ అండ్ గ్రీన్ పిలుపులో భాగంగా 200 మొక్కలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాజమహేంద్రవరం రామాలయం సెంటర్లో బయ్యపు నీడి సూర్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్ర పిలుపు మేరకు 200 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బయ్యపు నీడి సూర్య మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఆయన పిలుపు మేరకు దేశీయ మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వీటిలో జామ, ఉసిరి, నేరేడు, మామిడి వంటి మొక్కలను పంపిణీ చేసామని అన్నారు. అలాగే సేవా కార్యక్రమంలో భాగంగా అల్పాహారం, అన్నదానం, పిల్లలను దత్తత తీసుకుని వారికి విద్య అందించడంతోపాటు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులకు దుప్పట్లు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు విజయవాడలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఠాగూర్, రాంబాబు, సూర్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కేకును కటింగ్ చేసి ఒకరికొకరు పంచు కున్నారు. ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జన హితాన్ని కోరుకునే పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ వేడుకలకు జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కారిచర్ల విజయ శంకర్, మండ రాంబాబు, ఉందుర్తి ఇస్సాకు, కందికట్ల అరుణ, చెరుకూరి వీరబాబు, యనమదల కిట్టు, గారపాటి వెంకటరావు, వేములపల్లి గంగరాజు, హరిబాబు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న కొండపూడిలో ఘనంగా డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరి పాల్ శ్రీనివాస్, పోలినేటి ఈశ్వరుడు, ముదునూరి రామకృష్ణంరాజు కోనే శ్రీనివాస్ ఎర్రం శెట్టి బాబులు బి మురార్జీ లెక్కిసెట్టి శివ మేడిశెట్టి చిన్ని కృష్ణ ముదునూరి ప్రసాద్ రాజు మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారపూడిలో వైఎస్ఆర్ వర్ధంతి



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ద్వారపూడిలో వైయస్ ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ద్వారపూడిలో వైయస్ ఆర్ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులాశేషరావు, రమణ, పి.ప్రసాద్, తీగి రెడ్డి మహేష్, కే.రమణ, సత్తిబాబు, అలీషా, జెట్లయ్య, రాజు, ఎంపీటీసీలు ,వార్డ్ సభ్యులు ,వైయస్ ఆర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేశవరంలో వైఎస్ వర్ధంతి



**మండపేట రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మండలం కేశవరంలో వై.యస్. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి తుపాకుల ప్రసన్నకుమార్, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి అబ్బిరెడ్డి వీర్రాజు, వైసీపీ నాయకులు యడ్ల రవి, కొక్కిరి శేఖర్, యడ్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నైతికత ద్వారానే దేశాభివృద్ధి
### ప్రొఫెసర్ సలీం ఇంజినీర్



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మారుతున్న పరిస్థితులలో దేశాభివృద్ధిలో పౌరులందరూ భాగస్వామ్యులు కావాలని జమాత్ జాతీయ ఉపాధ్యక్షులు సలీం ఇంజినీర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మండపేట విచ్చేసిన ఆయన సామాజిక రుగ్మతల నిర్మూలనకు అన్ని మతాల గురువులు సంయుక్త వేదిక ద్వారా కృషిచేయాలని పేర్కొన్నారు. దీని కోసం రాష్ట్రంలో ధార్మిక సత్సంగవేదిక ఏర్పడిందన్నారు. నైతికతే నిజమైన స్వేచ్ఛ పేరుతో దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.దీనికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం వరదప్రభావిత ప్రాంతాల్లో జమాత్ శ్రేణులు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని రాష్ట్ర అధ్యక్షులు ముహమ్మద్ రఫీఖ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులతో పాటు జిల్లా బాధ్యులు అమీర్, పట్టణ అధ్యక్షులు అబుల్ ఆలా కోనసీమ జిల్లా జమాత్ కేడర్ పాల్గొన్నారు.

## రాపాక గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక గ్రామంలో మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది. మండలంలో కొన్ని రోజుల నుంచి వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ వైద్యాధికారి, ఎం పి హెచ్ ఈ ఓ, ఎం పి హెచ్ ఎస్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

### చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో
## దివంగత వై.యస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

**- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు చేతుల మీదుగా పేదలకు చీరల పంపిణీ**





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** జన హృదయాలలో అద్వితీయ నాయకుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీ కరణ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర జియో పెట్రోల్ బంకు వద్ద చందన నాగేశ్వర్ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ..వైయస్ఆర్ అంటే మూడక్షరాల పేరు మాత్రమే కాదు. కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం. తెలుగు నేలపై వైయస్ఆర్ చెరిగిపోని జ్ఞాపకం, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నాను. ఆంధ్ర ప్రజల కు ఏ నాయకుడు చెయ్యని సంక్షేమ పథకాలను వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ,పేద విద్యార్ధులకు ఫీజు రియంబర్స్‌మెంట్, అర్హులైన వారికి పెన్షన్ పథకం, ఎన్నో నీటి పారుదల ప్రాజెక్టులు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఆవిర్భావానికి ముఖ్య కారకుడు వైఎస్ఆర్ అని చందన నాగేశ్వర్ ప్రస్తావించారు. అపర భగీరథుడుగా పెరు పొంది జన హృదయాల్లో శాశ్వత ముద్ర వేసుకున్న నాయకుడు మన వైఎస్ ఆర్ అని కొనియాడారు. ముందుగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర జియో పెట్రోల్ బంకు వద్ద చందన నాగేశ్వర్ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు చేతుల మీదుగా వృద్దులకు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా రాజబాబు, జేసిఎస్ రూరల్ ఇన్చార్జిలు రాజమౌళి, తడాల చక్రవర్తి, విష్ణు మూర్తి, బొప్పన సుబ్బారావు, సత్యప్రియ, సరితా రాణి, రేలంగి సత్యనారాయణ, చీర రాజు, వీరభద్రయ్య,తిరుమల శెట్టి శ్రీనివాస్, పసలపూడి శ్రీనివాస్, బత్తిన అప్పారావు, సఫారీ నాయుడు, బొమ్ము శ్రీను,తీగిరెడ్డి శ్రీనివాస్, సబ్బెళ్ల విజయ దుర్గారెడ్డి, దుంపా చంద్రారెడ్డి, కాపు భాను, పెనుమాక సునీల్, రామారెడ్డి, రోక్కం వంశీ, కృష్ణారెడ్డి, కామరాజ్, ఇమామ్ బాబ్జీ తదితర నాయకులపాల్గొన్నారు.

### ప్రజల హృదయ నేత వై.యస్ రాజశేఖర్‌రెడ్డి
## 15వ వర్ధంతి నగర కాంగ్రెస్ ఘన నివాళి

**- డాక్టర్ టీకే విశ్వేశ్వర్‌రెడ్డి పేదలకు రగ్గులు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రియతమ నేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రజల హృదయ నేత, స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా రాజమండ్రి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పేపర్ మిల్ ఎదురు డా.వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథి నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్,కాంగ్రెస్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, మార్టిన్ లూథర్, బెజవాడ రంగారావు, అబ్దుల్ షరీఫ్, డా. సుధాకర్, మహిళా నాయకురాలు మోత శారదా,కిషోర్ కుమార్ జైన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జన హృదయ నేత అని ఆయన చిరకాల కోరిక రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమని కావున అందరూ కలసి రాహుల్ని ప్రధానిని చేయడం ద్వారా వైస్సార్ కోరిక నెరవేర్చాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రగ్గులును పేదలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బత్తిన చంద్రరావు, కిషోర్ కుమార్ జైన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబీ, మంద రాజు, బండారు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

**- సంక్షేమ పథకాల ప్రధాతకు ఘన నివాళ్ళు అర్పించిన మాజీ ఎంపీ మార్గానీ భరత్**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆసియా సాధనకు కృషి చేస్తామని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ పేర్కొన్నారు. సోమవారం రాజమహేంద్రవరం మార్గాన్ని స్టేట్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శనీయులని అన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం దేశంలో వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువుకునేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం పెట్టి పేద విద్యార్థులను ప్రోత్సహించారని తెలిపారు. డాక్టర్ వై.యస్ రాజశేఖర్‌రెడ్డి కడుపున పుట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందించారని కొనియాడారు. తండ్రి ఆశయా సాధన కోసం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రకృతి విలయతాండవం చేస్తుందని అన్నారు. 2014లో ఉదుద్ తుఫాన్ వచ్చి విశాఖపట్నం సర్వ నాశనం అయిందని ప్రస్తుతం విజయవాడ వర్షాలతో అతలాకుతలం అవుతుందని వివరించారు. విజయవాడలో 20 అడుగుల ఎత్తులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో కరకట్ట నిర్మించడం వలన ముంపు నుంచి ప్రజలు రక్షణ పొందారని అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయా సాధనకు పార్టీ నాయకులు అంతా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## 28వ వార్డులో వైఎస్సార్ వర్ధంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక మంగళవారపు పేటలో బిసి సంక్షేమ సంఘం తరపున వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ముఖ్య అతిధిగా విచ్చేసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మార్గాని సురేష్, అడపా శ్రీహరి, బిల్డర్ చిన్న అండ్ ఫ్రెండ్స్, బిసి సంఘ నాయకులు ఇన్నీసుపేట బ్యాంకు డైరెక్టర్ గేడి అన్నపూర్ణరాజు, బుడ్డిగ రాము, గోదావరి టూరిజం నాయకులు దువ్వాడ గౌరణింకర్, బూర కనక లింగేశ్వరరావు, శంకు సత్యరాయణ (ప్రెసిడెంటు) మునీశ్వరరావు, కార్లయ్య శ్రీను, సాయి, ప్రకాష్, ఎం శివ, అనిత, కృష్ణవేణి, తదితరులు విచ్చేసి సభను జయప్రదం చేసారు. దేవి, రమణమ్మ, తాయారు, కమల, సవ్వవతిబీ లక్ష్మి, కుమారి తదితరు లు పాల్గొన్నారు. అనంతరం 200 మందికి భోజన ఏర్పాట్లు చేసారు.

## అలరించిన ఆలయనృత్యం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విఖ్యాత నాట్యపండితుడు,నర్తన యోగిగా పేరొందిన డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ పునఃసృష్టి చేసిన ఆలయ నృత్య ప్రదర్శన అద్భుతంగా జరిగింది. శ్రీ సద్గురు సన్నిధి నెలవారీ కార్యక్రమంలో భాగంగా గోదావరి గట్టున ఉన్న శ్రీత్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో డాక్టర్ సప్పా శిష్యులు 12 మంది ఆగమనర్తన రీతిలో ఆలయనృత్యాన్ని ప్రదర్శించారు.తొలుత కుంభహారతితో ఆరుషి ప్రవేశించగా భువన,రిషి హాసిని, ఆరుషి, శరణ్య, నయనిక, నవ్యశ్రీ, అశ్రిత పుష్పాంజలి సమర్పించారు. అద్దితచారి నృత్యాన్ని కీర్తి, జ్ఞాన అక్షర, కామాక్షి, తేజశ్రీ, పరిణిత రసరమ్యంగా నర్తించారు.సప్పా పరిశోధనాఫలం పంచభూత నర్తనం, బ్రహ్మ కడిగిన పాదం తదితర కీర్తనలు అద్భుతంగా నర్తించి నవరసాలు పండించారు. నృసింహుని రౌద్రం,రాముని సౌమ్యం,కృష్ణుని చిలిపి తాండవం, అహల్య ముగ్ధమోహనత్వం ప్రేక్షకులను అలరించి తన్మయం గావించాయి.ఈ ప్రదర్శనను ఆద్యంతం తిలకించి పులకించి పోయారు. సద్గురు సన్నిధి స్థాపకులు మధుసూదన రావు తదితర ప్రముఖులు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్‌ను ఘనంగా సత్కరించి, 12 మంది జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు.

### అంబరాన్ని అంటిన
## పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం, కూర్మాపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖా మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కూర్మాపురం దేవి సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, మాజీ ఎం.ఎల్.సి వి.వి.వి.చౌదరి లు పాల్గొన్నారు. తొలుత పార్టీ శ్రేణులతో కలసి జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం పనసయ్య, జంగా రామకృష్ణ, చిక్కం మహేష్, పైడికొండల ప్రకాష్, నడిపిల్లి సతీష్, గుణ్ణం బాబురావు, రాయుడు సురేష్, మందపల్లి సతీష్, తవిటికి శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్ జానకిరామయ్య, మతుకుమిల్లి భాస్కరరావు, గుణ్ణం సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

### బూరాడ భవాని శంకర్
## 57వ జయంతి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సేవాబిలాషి మాజీ కార్పొరేటర్ బూరాడ భవాని శంకర్ 57వ జయంతి స్థానిక 48వ డివిజన్ సంజీవ నగర్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి బూరాడ కృష్ణ మాధురి , కుమారుడు స్వామి అర్చన్ గంగాధర్, ప్రసీద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థిని విద్యార్థులకు కేకులు మ్యాజిక్ ట్యాబ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.ఝాన్సీ లక్ష్మి, సతీష్ బాబు, సీతా రామయ్య స్వర్ణలత, శారదా దేవి తది తరులు పాల్గొన్నారు. భవాని శంకర్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు అనంతరం ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాథమిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం లో నాలుగు ఫ్యాన్లు నాలుగు చూపులైట్లు బూరాడ భవాని శంకర్ పేరుమీద బహూకరించారు. అనంతరం సంజీవయ్య నగర్ పనసచెట్టు సెంటర్ వద్ద భవాని శంకర్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి బూరాడ భవాని కృష్ణ మాధురి కుమారుడు స్వామి అర్చన్, కోడి కోట, సి . హెచ్. రాజు, ప్రసీద, చక్రపాణి ఎస్. కె. దుర్గ, దేవేంద్ర, సిహెచ్ రవి, బంకపల్లి చిన్ని, చెల్లారావు, తోరట లక్ష్మణరావు, నాగు, ఎం రవి, పండు, ఉమా, సతీష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే

- కోటగుమ్మం వద్ద వైఎస్ఆర్సిపి వినూత్న నిరసన
- ఉచిత ఇసుక విధానాన్ని ఎండగట్టిన మాజీ ఎంపీ మార్గాని భరత్
- నిరసనలో పాల్గొన్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రౌతు సూర్యప్రకాశరావు, మేడపాటి షర్మిలరెడ్డి







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉచిత ఇసుక పేరుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లారీ ఇసుక 3 వేలకు విక్రయించడం జరుగుతోందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం విఫలం చెందిందని, ఉచిత ఇసుక బూటకం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక కోటగుమ్మం వద్ద సోమవారం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వినూత్న నిరసన నిర్వహించాయి. తోపుడు బండ్లపై ఇసుక రాశిగా పోసుకుని కేజీల చొప్పున తూకం వేస్తూ కేజీ 5 రూ. లకు విక్రయిస్తూ వినూత్న నిరసన ప్రదర్శించారు. ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే నని, ఉచిత ఇసుక అమ్మబడును అంటూ.. ఈవీఎం ప్రభుత్వం కేజీ ఇసుక ధర 5 రూపాయలు.. ఈవీఎం ఎమ్మెల్యే ఒక అనకొండ.. ఫ్రీ ఇసుక లారీ 30వేలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనకు దిగారు. కార్యక్రమంలో రుడా చైర్మన్, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్య ప్రకాష్ రావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, రాజమండ్రి పార్లమెంటరీ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కానుబోయిన సాగర్, వైఎస్ఆర్సిపి నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి,మాజీ కార్పొరేటర్ లో మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, బిల్డర్ చిన్న,అన్నపూర్ణ రాజు, మార్తి నాగేశ్వర రావు, వట్టికూటి కృష్ణవేణి, అనంతలక్ష్మి,కడలి వెంకటేశ్వర రావు, గణేష్, దుర్గారావు, సుంకర అంజిబాబు, దాసరి సాంబశివరావు, కొండ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ళ తర్వాత ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ఆనాటి జ్ఞాపకాలు, మధురస్మృతులు పంచుకున్న 1981-84 బ్యాచ్ బీకాం విద్యార్థులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 1981-84 సంవత్సరాల మధ్య బీకాం చదివిన పూర్వ విద్యార్థులు 40 ఏళ్ళ తర్వాత చదువులమ్మ చెట్టు నీడలో కలుసుకుని ఆనాటి తీపిగురుతులను, మధురజ్ఞాపకాలను, సరదాలను, సంతోషాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కళాశాల ఆవరణలోని సరస్వతి విగ్రహం వద్ద పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలవడంతో పాటు తమకు ఆనాడు విద్య బోధించిన అధ్యాపకులు సి.హెచ్. కామేశ్వరరావు, లక్ష్మణ్‌లను ఘనంగా సత్కరించి వారిపై తమకు ఉన్న అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు.డిగ్రీ తర్వాత ఉద్యోగాల్లోను,ఉపాధిరంగాల్లోను స్థిరపడిన వీరంతా నాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన అపూర్వ ఘట్టాన్ని తమ చరవాణిల్లో ఫోటోల రూపంలో బంధించి నిక్షిప్తం చేసుకున్నారు. వారిలో కొందరు ఉద్యోగాలు నుంచి రిటైర్ అయ్యారు. పిల్లలు,మనవళ్ళతో గడుపుతున్న ఈ పూర్వ విద్యార్థులు 40 ఏళ్ళ తర్వాత కలుసుకుని అదే క్లాసు రూములో కూర్చొని కేరింతలు కొడుతూ నాటి అల్లరిని గుర్తు చేసుకున్నారు.చదువు పూర్తయిన తర్వాత ఢిల్లీ , హైదరాబాద్,విశాఖపట్నం,తదితర ప్రాంతాల్లో స్థిరపడిన వీరంతా తమ ఉద్యోగ, కుటుంబ జీవన పయనంలో జరిగిన సంగతులను సంతోషాలను పరస్పరం పంచుకున్నారు. జి.ఎస్.ఆర్.మూర్తి, జవ్వాది మురళీకృష్ణ, బి.అచ్యుతరామారావు (బాబ్జి), అచ్చిరాజు, ఎన్.వి.ఎస్.నగేష్, గుల్లఏడుకొండలు, కె.ఎ.శ్రీనివాస్,ఎస్.నాగేశ్వరరావు,జగన్ మోహన్, జి.వివేక్ ,కె.శ్రీనివాసరావు(ఢిల్లీ), ధర్మారావు, ఎ.వెంకటేశ్వరరావు, ఆర్. హనుమంతరావు, వెత్సా వీరా స్వామి, లక్ష్మీనారాయణ, ఉదయ్, మల్లికార్జునశర్మ తదితరులు పాల్గొన్నారు.

# కే.జీ బేసిన్ సంపదలో ఆంధ్రప్రదేశ్ లాభాల వాటాను తక్షణమే పంచండి

- ప్రకృతి వనరుల సంపదను స్థానిక రాష్ట్రాల అభివృద్ధి కి చెందాలి అని ఆదేశించిన సుప్రీం తీర్పు
- ఆంధ్రప్రదేశ్‌ను తక్షణమే అమలు చేయండి..
- అప్పు ఇచ్చే స్థాయి ఆంధ్రప్రదేశ్ ది, అప్పు తీసుకునే స్థాయి కాదు నా రాష్ట్రానిది ..
- మేడా శ్రీనివాస్, ఆవేదన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సంపదలో దుబాయ్ - కువైట్ దేశాలను మించిన రాష్ట్రం నా ఆంధ్రప్రదేశ్ ది అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గర్వంగా చెప్పారు. కేజీ బేసిన్ సంపదలో నా ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన లాభాల వాటా ను తక్షణమే పంచండి అని అడిగే పార్లమెంటరియన్ నా రాష్ట్రం నుండి లేకపోవటం నా రాష్ట్ర ప్రజల దురదృష్టం అని ,మన నేతలు రాజకీయ బానిసలుగా ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంట్ లో ప్రాతినిత్యం వహిస్తు వారి రాజకీయ అవినీతి దోపిడీకి మార్గం చేసుకుంటున్నారని, ఎన్నడైనా నా రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం, అభివృద్ధి కోసం, మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా అని, మన పాలకులు రాజకీయ వ్యాపారం చేస్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు అక్రమ సంపాదనే ధ్యేయంగా అవినీతి కుంబకోణాల్లో వుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఊరు వాడా బజారున పెడుతున్నారని ,నా రాష్ట్రం వెల కట్టలేని సంపద గల రాష్ట్రం అని, నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తు బావితరాలకు భవిష్యత్ లేకుండా చేస్తున్న నేటి పాలకులకు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని, పాలకుల అవినీతి దాహానికి అప్పులు చేస్తు ఆ అప్పులను ఆంధ్రప్రదేశ్ ప్రజల నెత్తిపై బారంగా మారుస్తున్నారని ,కేజీ బేసిన్ నుండి నా రాష్ట్రానికి చెందాల్సిన లాభాల వాటాను లెక్క కట్టి తక్షణమే ఇవ్వండని, కేంద్ర ప్రభుత్వానికే అప్పు ఇచ్చే స్థాయి నా రాష్ట్రానిదని, నా రాష్ట్ర సంపాదను దోచుకుంటున్న వారే మాకు అప్పు ఇవ్వటం, సాయం చేయటం అతి పెద్ద ద్రోహంగా బావించా లని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్యనికి ముందు భారతదేశ సంపదను బ్రిటిష్ వాడు దోచుకున్నట్టు నేడు ఆంధ్రప్రదేశ్ సంపదను మోడీ సర్కార్ అండతో గుజరాత్ వాడు దోచుకుపోతున్నారని ,మన రాష్ట్రంలో వెల కట్టలేని ప్రకృతి వనరుల సంపదను మోడీ రాజకీయ అవసరాలకు గుజరాత్ వాళ్లకు దోచిపెడుతున్నా ప్రశ్నించలేని హీన స్థితిలో ఆంధ్ర రాష్ట్ర పాలకులు నర్తనశాల పాత్ర పోషిస్తున్నారని ,మన పాలకుల స్వార్థనికి మన రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెడుతున్నారని ,ఇతరులకు అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ నేడు అప్పుల కోసం వేంపర్లాడే దుస్థితిలో వుందని, నా ఆంధ్ర రాష్ట్రంలో పాలనా దొంగలు పడ్డారని, తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు దొంగలు నేడు గజదొంగలుగా రూపాన్తరం చెందారిని, ఈ గజ దొంగలను ఆంధ్రప్రదేశ్ నుండి తరలించక పోతే ఆంధ్రులకు బారి ప్రమాదం పొంచి వుందని,కేజీ బేసిన్ సంపదలో ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన సుమారు 60 వేల కోట్లు వాటాను తక్షణమే మోడీ సర్కార్ విడుదల చేయాలని ,సంపదలో ఆంధ్రప్రదేశ్ దుబాయ్, ఖత్తర్, కువైట్ దేశాలను మించినదని ,ఆంధ్ర రాష్ట్ర ప్రస్తుత పాలకులు బానిసలుగా మోడీ సర్కార్ కు సాగిల పడొచ్చును గాని ,ఆంధ్రుల సహనం దాటితే మోడీ సర్కార్ కు , చంద్రబాబు కూటమికి గడ్డు పరిస్థితులు తప్పవని ,ఆంధ్రుల ఆగ్రహానికి గురికాక తప్పదని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు సభకు అధ్యక్షత వహించారు .. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, సిమ్మా దుర్గారావు , దూడ్డే సురేష్ , ఎమ్ డి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, దోషి నిషాంత్, అడపా శేషగిరి, బత్తెన శివన్నారాయణ, లంక వీర వెంకట సత్యనారాయణ, మాసా అప్పాయమ్మ, బసా సోనియా, శీరపు నాగేశ్వరి, సుంకర భాస్కర వెంకట రంగారావు, కాలేపు సత్య నారాయణ, ఎమ్. తిలక్, ఉండమట్ల రాము, సమ్మంగి ఏసు తదితరులు పాల్గొనియున్నారు.

# పుష్కరకాలం నాటి వెల్ల ఇళ్ల స్థలాల కేసు కొట్టివేత..

## హర్షం వ్యక్తం చేసిన నాయకులు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో లాకులు వద్ద నివాసం ఉంటున్న బలహీన వర్గాలకు చెందిన 22 మంది పట్టాదారులకు సంబంధించిన ఇళ్లను 2012 మార్చి 20న పోలీసులు, రెవిన్యూ యంత్రాంగం కలిసి బలవంతంగా ఖాళీ చేయించారని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ తెలిపారు. ఇళ్ల తొలగింపును అడ్డుకున్న రైతు కూలీ సంఘం నాయకులు, లబ్ధిదారులపై అక్రమంగా కేసు బనాయించారని చెప్పారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్), పి .డి .ఎస్ .యు నాయకులు యు.గనిరాజు, తన తో పాటు 19 మంది పై కేసు పెట్టారన్నారు. దాదాపు 12 సంవత్సరాలకు (పుష్కర కాలం) పైగా రామచంద్రపురం కోర్టు చుట్టూ తిరగమాన్నారు. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి సోమవారం ఈ కేసును కొట్టేవేశారని పేర్కొన్నారు. ఈ కేసు కొట్టివేతపై ఏఐకెఎమ్ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసును వాదించిన సీనియర్ లాయర్లు నీలం మధుసూదన్ రావు, పచ్చిమళ్ల సంపతరావు' సూరంపూడి సత్యనారాయణ, నీలం స్నేహలతలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ల గ్రామంలోని 22 మంది బలహీన వర్గాల పేదలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన స్థలములో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారిపై ఆనాడు రెవిన్యూ యంత్రాంగం, పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న తోట త్రిమూర్తులు గ్రామ పెత్తందారులు కలిసి పేదలను అక్కడ లేకుండా చేయడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) కడతామని కుట్ర చేశారని ఆరోపించారు. పి హెచ్ సి కట్టిన మూడొంతుల స్థలం నేటికీ ఖాళీగానే ఉందని అన్నారు. అంతకుముందు 1989లో పేదల పట్టాలను రద్దు చేయించిన ఘనత మంత్రిగా పనిచేసిన పిల్లి సుభాష్ చంద్రబోస్ దేనని విమర్శించారు. పార్టీలు నాయకులు మారినా వెల్ల గ్రామంలో ఈ 22 మంది పేద లబ్ధిదారులకు న్యాయం జరగలేదని అన్నారు. వీరికి అండగా రైతు కూలీ సంఘం నిలబడిందని, బాధితులు కోర్టులను సైతం ఆశ్రయించడం జరిగిందన్నారు. ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత ఈ స్థలాలు ఖాళీ చేయించాలని ఉన్న దుర్మార్గంగా వ్యవహరించారని, గుడిసెలు కూల్చి వేశారని అన్నారు. ప్రజా ఉద్యమాలపై పేదల పోరాటాలపై రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు అక్రమంగా కేసులు బనాయించిన అవి నిలబడవనడానికి ఈ కేసు తీర్పే నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రారంభమైన జీవిత బీమా వారోత్సవాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల నమ్మకం, ఆదరణతోనే జీవిత బీమా సంస్థ 68 వసంతాలు విశేష సేవలు అందిస్తూ ముందుకు సాగుతుందని జీవిత బీమా సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే.సంధ్యారాణి అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మారంపూడి లో గల జీవిత బీమా సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన జీవిత బీమా వారోత్సవాల సందర్భంగా ఎల్ఐసి పతాకాన్ని సంధ్యారాణి ఆవిష్కరించారు. తదుపరి వారోత్సవాలను పురస్కరించుకొని జ్యోతి ప్రజ్వలన చ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద సమస్తగా అభివృద్ధి చెందడానికి పాలసీదారులకు అందిస్తున్న నాణ్యమైన సేవలే కారణమన్నారు రాజమండ్రి డివిజన్ సౌత్ సెంట్రల్ జోన్‌లో ప్రథమ స్థానంలో నిలవడానికి సహకరించిన ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తూ జీవిత బీమా సంస్థ ను అభివృద్ధి పథంలో నడపడానికి ఎల్ఐసి కుటుంబం కృషి చేయాలని సంధ్యారాణి ఆకాంక్షించారు మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ త్వరలో అమలులోకి రానున్న మహిళల ప్రత్యేక ఏజెన్సీలు కూడా సంస్థ అభివృద్ధికి సహకరిస్తాయని అన్నారు.

భీమవరం ఉత్సవాల సందర్భంగా వైద్య శిబిరాలు వాక్ ఫర్ హెల్త్ ఆర్గాన్ డొనేషన్ పై అవగాహన పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సియారం మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు .ఎం కోదండరామ్, గుబ్బల రాంబాబు, క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు ప్రసాద్, డెవలప్మెంట్ ఆఫీసర్ల సంఘం నాయకులు సాయి శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు గన్నయ్య కిషోర్ ఓబీసీ సంఘం నాయకులు విశ్వనాథ్, బి ఎం ఎస్ నాయకులు సుబ్బరాయశాస్త్రి, ఏజెంట్స్ సంఘం నాయకులు నాగబాబు, విశ్వేశ్వరరావు, సీనియర్ ఉద్యోగులు, ఏజెంట్లు ఆఫీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాన్స్ కళాకారులు జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ ఫిలిం అండ్ టీవీ డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డాన్స్ పోటీలు
- ప్రేక్షకులను అలరించిన డాన్స్ పోటీలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాన్స్ కళాకారులు జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కళా వాణి రంగస్థలం నటులు, మూవీ ఆర్ట్స్ టీ మా ఉపాధ్యక్షులు, రాజమహేంద్రవరం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వర్రే రమేష్, ఆంధ్రప్రదేశ్ ఫిలిం అండ్ టీవీ డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ యూనియన్ అధ్యక్షులు కరాటపు సూర్య వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం ఆల్కాట్ తోటలోని గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం అండ్ టీవీ డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ యూనియన్ చింతపల్లి సతీష్ ,జోషి ఆధ్వర్యంలో డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూవీ ఆర్ట్స్ టీ మా ఉపాధ్యక్షులు , రాజమహేంద్రవరం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వర్రే రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి తండ్రి తరువాత స్థానం గురువులు అన్నారు. డాన్స్ కళాకారులు ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమ గురువులను గుర్తు చేసుకోవాలని సూచించారు. సినిమా అవకాశాలు కల్పిస్తామని కళాకారులను మోసం చేస్తున్నారని అలాంటి వారి బారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పిల్లలకు గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ వల్ల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం అండ్ టీవీ డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ యూనియన్ అధ్యక్షులు కరాటపు సూర్య వేణుగోపాల్ మాట్లాడుతూ ఫిలిం ఇండస్ట్రీ 2013లో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో ఉన్న 13 జిల్లాల నుంచి సినిమా కళాకారులను ప్రోత్సహించారని తెలిపారు. డాన్స్ కళాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చే విధంగా ఐడెంటి కార్డు ఇచ్చారని తెలిపారు. గత నెల 26వ తేదీన పశ్చిమగోదావరి జిల్లాలో డాన్స్ కాంపిటీషన్ పోటీలు జరిగాయని, సెప్టెంబరు ఒకటవ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో డాన్స్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రెండో భాగంలో ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని వివరించారు. తమ అసోసియేషన్ నుంచి ఐడెంటి కార్డు పొందిన కళాకారులు జాతి స్థాయిలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రిథం ఆఫ్ ఆంధ్ర అసోసియేషన్ నాయకులు చందు, శివ,కాశి, చక్రి, ఈశ్వర్, మణి, నారాయణ, రాజా, విజయ్, చిన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ యు పిహెచ్‌సి ఆధ్వర్యంలో శారద నగర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి . ఎం.ఎస్.ఎస్. కుమారి పర్యవేక్షణలో ఫీవర్ సర్వే తో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ సూపర్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్, డిస్టిక్ ఎపిడెమోలజిస్ట్ బి.సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. జ్వరం ఇతర అంటు వ్యాధులు వచ్చిన వెంటనే డాక్టర్లు సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ త్రాగునీటిని కాచి వడపోసి చల్లారిన తర్వాత మాత్రమే త్రాగాలని సూచించారు సూచించారు. ఇంటి వద్ద దోమలు కానీ ఈగ లు కానీ మరి మరి ఏ క్రిమి కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రముగా ఉంచుకొనవలన్నారు. వంట చేసే ముందు, భోజనం చేయుటకు ముందు, మరియు మలవిసర్జనకు వెళ్లి వచ్చిన తర్వాత చేతులను శుభ్రముగా కడుక్కోవాలన్నారు. వేడిగా ఉండే ఆహారాన్ని భోజనం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్.వి. ఎం.ఎస్.ఎస్.కుమారి, ఏ.ఎన్.ఎం.పి. నాగ భవాని, ఆశాలు ఈ పాప, ఆర్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ పైనే ఇస్మార్ట్ ఆశలు..!



2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో రామ్ కి గుడ్ టైమ్ స్టార్ట్ అయ్యిందని అంతా భావించారు. కానీ ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఆయన నుంచి వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. దాంతో మళ్లీ ఇస్మార్ట్ శంకర్ కాంబో పై ఆశ పెట్టుకుని డబుల్ ఇస్మార్ట్ ను చేశాడు. పూరి తో పాటు రామ్ పెట్టుకున్న ఆశలన్నీ కూడా అడియాశలు అయ్యాయి. డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ గా మిగిలింది. రామ్ ఎలా కమిట్ అయ్యాడు, పూరి ఎలా ఈ సినిమాను తీశాడు అంటూ సినీ విశ్లేషకులు విమర్శలు చేశారు. వరుసగా నాలుగు సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో రామ్ నుంచి రాబోతున్న తదుపరి సినిమా ఏంటో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి దర్శకుడు మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ సినిమా ప్రారంభం అయ్యింది. షూటింగ్ కి ప్రస్తుతం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో వీరి కాంబో మూవీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. మాస్ ఆడియన్స్ కోసం అంటూ రామ్ ఇప్పటి వరకు వరుసగా సినిమాలు చేశాడు. కానీ అందులో ఏ ఒక్కటి విజయాన్ని సొంతం చేసుకోలేదు. అందుకే కాస్త క్లాస్ టచ్ తో ఉండే విధంగా మహేష్ బాబు దర్శకత్వంలో సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. రామ్ గతంలో చేసిన కొన్ని క్లాస్ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా నేను శైలజ, ఉన్నది ఒక్కటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే సినిమాలు విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో మరోసారి ఆ తరహా సినిమా చేయాలని నిర్ణయానికి వచ్చాడు. అందుకే మహేష్ బాబుతో అదే తరహా సినిమాను రామ్ చేస్తున్నాడని తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రామ్ మరో సినిమా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమా ఫైనల్ అవ్వాల్సి ఉంది. మహేష్ బాబు దర్శకత్వంలో రామ్ చేయబోతున్న క్లాస్ మూవీ తప్పక విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రామ్ ఈ సినిమా పై చాలా ఆశలు పెట్టుకున్నాడు. వరుసగా నాలుగు ఫ్లాప్స్ తర్వాత చేస్తున్న సినిమా అవ్వడంతో ఒత్తిడి అనేది కామన్‌గా ఉంటుంది. రామ్‌కి కూడా ఆ ఒత్తిడి అనేది ఉండే ఉంటుంది. అయితే క్లాస్ అండ్ సెన్సిబుల్ సబ్జెట్ ను తీసుకోవడం వల్ల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రామ్ సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తుంది. మరి రామ్ ఆశలు నెరవేరి హిట్ కొట్టేనా చూడాలి.

సినీ వాయిస్ CINEMA

# బీచ్‌లో పాయల్ అందాల ఆరబోత



ఢిల్లీ ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ టాలీవుడ్ మూవీ ఆర్ఎక్స్ 100 తో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. అంతకు ముందు చేసిన పంజాబీ, హిందీ సినిమాలు నిరాశ పరచడంతో కెరీర్ లో నిలదొక్కుకోవడం కష్టమే అనుకుంటూ ఉన్న సమయంలో అనూహ్యంగా టాలీవుడ్ నుంచి ఛాన్స్ దక్కింది. తెలుగు లో మొదటి సినిమాతోనే పాయల్ రాజ్ పూత్ కి సూపర్ హిట్ దక్కింది. అంతే కాకుండా ఆ హిట్ లో కీలక పాత్ర ఆమెదే అవ్వడంతో పాటు నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల నటిగా కూడా నిరూపించుకుంది. టాలీవుడ్ లో పాయల్ ఒక్కసారిగా బిజీ అయ్యింది. ఆర్ఎక్స్ 100 సినిమా తర్వాత తెలుగు లో వరుస సినిమాలు చేసింది. టాలీవుడ్ తో పాటు తమిళ్, పంజాబీ, హిందీ సినిమాల్లో కూడా పాయల్ నటించడం జరిగింది. తెలుగు లో సక్సెస్ ల కంటే ఫెయిల్యూర్స్ ఎక్కువ నమోదు అయ్యాయి. అయినా కూడా ఆఫర్లకు మాత్రం కొదవ లేకుండా వరుసగా ఆఫర్లు వచ్చాయి. చాలా కాలం తర్వాత పాయల్ కి మంగళవారం సినిమా మరో భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలకు పాయల్ సరైన ఎంపిక అన్నట్లుగా చాలా మంది ఫిల్మ్ మేకర్స్ అభిప్రాయంకు వచ్చారు. అందుకే పాయల్ తో ఎక్కువ లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్నారు. సినిమాల్లో నటిస్తూనే మరో వైపు పాయల్ సోషల్ మీడియాలో తన అందమైన ఫోటోలను రెగ్యులర్ గా షేర్ చేస్తూ వస్తోంది. సోషల్ మీడియా లో ఈమె షేర్ చేసే ప్రతి అందాల ఫోటో షూట్ కి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. దాదాపుగా నాలుగున్నర మిలియన్ ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న పాయల్ రాజ్ పూత్ తాజాగా షేర్ చేసిన ఈ బీచ్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ రెడ్ బికీనీ లో పాయల్ బీచ్ లో హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించింది. 2010 లో ఒక బుల్లి తెర షో ద్వారా కెరీర్ ను ప్రారంభించిన పాయల్ రాజ్‌పూత్ ప్రస్తుతం టాలీవుడ్ తో పాటు ఇంకా పలు భాషల్లో సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన పరంగా పాయల్ రాజ్ పూత్ పలు సార్లు తనను తాను నిరూపించుకుంది.

# రూమర్స్ వద్దు ప్లీజ్




నేచురల్ స్టార్ నాని బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకు పోతున్నాడు. తాజాగా వచ్చిన సరిపోదా శనివారం సినిమా కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మంచి ఓపెనింగ్స్ వచ్చిన ఈ సినిమా భారీ వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్న సమయంలో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు, వరదల కారణంగా కాస్త డల్ అయింది. పరిస్థితి కుదుట పడ్డ తర్వాత మళ్లీ సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో నాని తదుపరి సినిమా గురించి సోషల్ మీడియాలో పుకార్ల మీద పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నాని తదుపరి సినిమా ఇప్పటికే శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో అంటూ కన్ఫర్మ్ అయ్యింది. గత సంవత్సరం నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వచ్చిన దసరా సినిమా పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే కమర్షియల్ గా మాత్రం ఆశించిన స్థాయిలో సంతృప్తి పరచలేక పోయింది. దసరా పాన్ ఇండియా భారీ హిట్ ను సొంతం చేసుకుంటుందని భావిస్తే ప్రశంసల వరకు వచ్చి, కలెక్షన్ తగ్గాయి. కానీ ఈసారి ఏమాత్రం తప్పు జరగకుండా నానితో ఒక కమర్షియల్ బ్లాక్ బస్టర్ ను తీసేందుకు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే.

# ప్రశాంత్ వర్మ.. చాలెంజ్?



ప్రశాంత్ వర్మ 'హనుమాన్' సినిమా ద్వారా పాన్ ఇండియా హిట్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్ గురించి ప్రకటించిన తర్వాత బాలీవుడ్ లో రణ్వీర్ తో ఓ సినిమా చేయాలని అనుకున్నాడు. కానీ అది మొదట్లోనే క్యాన్సిల్ అయ్యింది. తాజాగా ఆయన మోక్షజ్ఞ నందమూరి కి సంబంధించిన ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 6న మోక్షజ్ఞ లాంచింగ్ ఈవెంట్ జరగబోతుందని వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అఫీషియల్ క్లారిటీ రాకపోయినప్పటికి ఈ కాంబినేషన్ ఫైనల్ అని ఇండస్ట్రీలో అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, ప్రశాంత్ వర్మ ఇటీవల తన సోషల్ మీడియాలో ఒక క్రేజీ పోస్ట్ పెట్టారు, ఇది ప్రేక్షకులలో మరియు సినీ ప్రేమికుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ఆయన ఒక ఫోటోను షేర్ చేస్తూ "చాలెంజ్ స్వీకరించబడింది" అని ట్వీట్ చేశారు. ఇది ఎంతవరకు మోక్షజ్ఞ డెబ్యూ సినిమా సంబంధమా లేదా 'హనుమాన్' సీక్వెల్ గురించి ఉద్దేశించినదా అనే ప్రశ్నలు కలుగుతున్నాయి. ప్రశాంత్ వర్మ మోక్షజ్ఞ కోసం ఓ కొత్త కథను సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ కథలో బాలకృష్ణ అతిథి పాత్రలో కనిపిస్తారని ముందు నుంచీ ప్రచారం జరుగుతోంది. బాలకృష్ణ ఈ సినిమాలో కృష్ణుడిగా దర్శనమివ్వబోతున్నారని లేటెస్ట్ గా వస్తున్న మరొక టాక్. 'హనుమాన్' సినిమాలో ఉన్న మైథలాజికల్ టచ్, సూపర్ హీరో అంశాలను, ఈ సినిమాకు కూడా అన్వయించనున్నట్లు సమాచారం. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, ఈ కొత్త కథలో కూడా సూపర్ హీరో మరియు మైథలాజికల్ అంశాలను మిక్స్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే, బాలకృష్ణ శ్రీకృష్ణుడిగా కనిపించడంతో, కథలో మరొక కీలక మలుపు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. స్క్రిప్ట్ దాదాపు సిద్ధమైనట్లే అని తెలుస్తోంది. బాలకృష్ణకు మరోసారి చర్చలు జరిపిన తరువాత, అన్ని పనులు స్టార్ట్ అవుతాయనీ అంచనా వేస్తున్నారు. మోక్షజ్ఞ డెబ్యూ సినిమాతో సంబంధించి త్వరలో ఓ క్రేజీ అప్‌డేట్ కూడా రాబోతోంది. ప్రశాంత్ వర్మ చేసే ఈ కొత్త ప్రాజెక్ట్ పై ప్రేక్షకుల్లో అంచనాలు మామూలుగా లేవు. ఈ ప్రాజెక్ట్ పై మరింత స్పష్టత వచ్చే వరకు గాసిప్స్ ఒక రేంజ్ లో వస్తాయని చెప్పవచ్చు. మరి వాటిపై మేకర్స్ ఎలాంటి క్లారిటీ ఇస్తారో చూడాలి.

# ప్రాణం పెట్టే అభిమానం పవన్‌కే సొంతం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** తన కోసం ప్రాణం పెట్టే అభిమానులను సంపాదించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో అదృష్టవంతులని మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వీ సాయి కుమార్ బాబు లు పేర్కొన్నారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మండపేట ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ సంస్థ వద్ద నిర్వహించిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో వారు కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. వృద్ధులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ల శ్రీను, కొంతం నాగేంద్ర ప్రసాద్ . సత్తి శ్రీను, గనిసెట్టి వీర్రాజు, శెట్టి రవికుమార్, గుత్తిని సత్తిబాబు, సిరంగు ఈశ్వర రావు, బండి గోవిందు, గుత్తుల సత్తిబాబు, రెడ్డి ప్రసాద్, శెట్టి అవినాష్. సాధనల రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రకాష్, కుమార్ బాబులను అభిమానులు దుశ్శాలువాలతో సత్కరించారు.

# నైతికతే నిజమైన స్వేచ్ఛ" దేశ వ్యాప్త ప్రచార ఉద్యమం ఆరంభం

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జమాఅతె ఇస్లామి హింద్, మహిళా విభాగం జాతీయస్థాయిలో "నైతికతే నిజమైన స్వేచ్ఛ" అనే నినాదంతో పూర్తి సెప్టెంబర్ మాసంలో ఒక అవగాహన ఉద్యమాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా జమాతే ఇస్లామి హింద్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఉద్యమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జమాతే ఇస్లామి హింద్ జాతీయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ మాట్లాడారు. నేడు సమాజంలో మితిమీరిన స్వేచ్ఛ పేరుతో చోటుచేసుకుంటున్న అనార్థాల వల్ల మహిళలపై చెడు ప్రభావం చూపుతున్నందున నిజమైన స్వేచ్ఛ అనేది కేవలం నైతికతతోనే సాధ్యమనే యదార్థాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో ఈ జాతీయ స్థాయి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఎన్.సి.ఆర్.బి. 2022 రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో ప్రతిరోజు 90 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని, యువత మద్యపానం, డ్రగ్స్ లాంటి వ్యసనాల

## జమఅతే ఇస్లామి హింద్ వెల్లడి




బారిన పడుతున్నారని, అశ్లీల కంటెంట్ ను అప్లోడ్ చేయడంలో మన ఆంధ్ర ప్రదేశ్ లోనే 10 వేలకుపైగా కేసులు నమోదవడం అనేది అత్యంత ఆందోళనకు గురించేస్తుందని, ఇవన్నీ సమాజంలో అనేక నష్టాలు జరిగే ప్రమాదాన్ని సూచిస్తున్నాయని అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సంస్థ దేశంలో 75 సం.. నుండి సమాజ సంస్కరణకై కృషి చేస్తుందని గుర్తు చేసారు. కాబట్టి ఈ సంస్థ చేస్తున్న పవిత్ర కృషికి ప్రతిఒక్కరూ సహాయసహకారాలు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ముహమ్మద్ రఫీఖ్ మాట్లాడుతూ అనియంత్రిత స్వేచ్ఛ ముసుగులో నైతిక విలువలు పతనమవడం వలన దేశ శాంతి మరియు పురోగతిపై ప్రభావితం పడుతుంది. పెరుగుతున్న మతపరమైన మరియు కుల ఆధారిత రాజకీయాల ప్రభావం, కొన్ని వర్గాలను, కులాలను హీనంగా చూడడం, వాటిపై ఆధిపత్యాన్ని కొనసాగించాలనే కోరిక పరిస్థితిని మరింత దిగజార్చా యని, అయితె వీటిని చక్కదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది వాటి కోసం, ఈ ఉద్యమంలో భాగంగా ఒక మంచి ప్రణాళిక రూపొందించారని, దీని ద్వారా విద్యార్థుల్లో, మహిళల్లో వివిధ అవగాహన కార్యక్రమాలు, కార్నర్ మీటింగ్స్, కౌన్సిలింగ్ సెషన్స్, వివిధ పోటీల నిర్వహణ ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసి విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జమాఅతే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీముద్దీన్, నగర అధ్యక్షులు అహ్మద్ అన్సర్, ఐవైయం రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లాఖాన్, మహిళా విభాగం బాధ్యులు సాబేర, ఆయేషా, హబీబా, జరీనా, జిఐఓ బాధ్యులు నస్రిన్, కరీమా, జమాఅతె నగర సభ్యులు జహంగీర్, అలాఉద్దీన్, జైద్ తదితరులు పాల్గొన్నారు.

# వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**
**నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జన సైనికులు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాజమండ్రి జనసేన పార్టీ అధ్యక్షులు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు దూరంగా ఉండాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం 6గంటలకు నందం గని రాజు జంక్షన్ వద్ద మొక్కలు నాటి క్లీన్ ఆంధ్రా – గ్రీన్ ఆంధ్ర ప్రాముఖ్యత చాటి చెప్పుతూ మొక్కలు పంచి పెట్టారు. దేవి చౌక్ సెంటర్ వద్దనున్న భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన సైనికులు వీర మహిళలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ నిత్యం రాష్టం, దేశం బాగుండాలని కోరుకునే జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ పవన్ ఫాన్స్ ను మరోసారి ఉర్రూతలూగించిందన్నారు. సినిమా, రాజకీయం రెండు రంగాల్లో విజయం సాధించి తన స్టామినా నిరూపించుకుని పవన్ విమర్శలు చేసిన వైసీపీ నాయకుల నోళ్లు మూయించారన్నారు ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణం స్పందించి సాయం చేయడంలో జనసైనికులు ముందుంటారని కొనియాడారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అంటూ పరిశుభ్రత పచ్చదనం కోసం పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుకు రాష్ట్రమంతా మంచి స్పందన వచ్చిందన్నారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వై. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి ఫలాలను అందించే దేశీయ మొక్కలను నాటి భావితరాలకు స్వచ్ఛమైన పకృతిని అందించేందుకు ఉసిరి, వేప, నేరేడు మరియు ప్రకృతికి హాని కలిగించని పూల మొక్కలను పంచిపెట్టడం జరిగిందన్నారు. ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న జనసేనాని సినిమాలో మాత్రమే కాదు నిజ నివితంలో హీరో అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జామి సత్యనారాయణ, తేజోమూర్తిల, దాసరి గురునాథరావు, సబ్బ రాజేష్ కన్నా, షేక్ బాషా లిమ్రా,అక్కిరెడ్డి ప్రసాద్, కుదుపూడి చలపతి రావు, పాలిక సతీష్, వైవిడి ప్రసాద్, గెడ్డం నాగరాజు, వీర మహిళలు ముమ్మిడి భాగ్యలక్ష్మి,యందం ఇందిర,సిరి నాయుడు,పద్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com